RNI-TELTEL/2017/72695

7 ఆగస్టు 2023

శుభ
# తెలంగాణ

సోమవారం | మేడ్చల్

సంపుటి : 6, సంచిక :153

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

ఆ ధిక్కార స్వరం మూగవోయింది! ఆ ప్రజా యుద్ధ నౌక ప్రస్థానం ముగిసిపోయింది! ఆ పాటల గర్జన ఆగిపోయింది! విప్లవ వీరుడు.. వాగ్గేయకారుడు గద్దర్ అస్తమించారు! ఆస్పత్రిలోని ఐసీయూలో అంపశయ్యపైనా పాటనే శ్వాసించి తుది శ్వాస విడిచారు!

# పొద్దు వాలిపోయింది

## ప్రజా యుద్ధ నౌక గద్దర్ కన్నుమూత

- ఛాతీనొప్పితో ఇటీవల ఆస్పత్రికి!
- అనారోగ్య సమస్యలతో తుదిశ్వాస
- కేటీఆర్, పవన్, ప్రముఖుల నివాళి
- భౌతికకాయం ఎల్బీ స్టేడియానికి
- నేటి మధ్యాహ్నం వరకు అక్కడే
- అనంతరం అల్వాల్‌లోని ఇంటికి
- మహాబోధి స్కూల్లో అంత్యక్రియలు
- అధికారిక లాంఛనాలతో నిర్వహణ
- గద్దర్ మృతికి అసెంబ్లీ సంతాపం




హైదరాబాద్(శుభ తెలంగాణ): "పొడుస్తున్న పొద్దు మీద".. పాటై వెలిగిన సూరీడు అస్తమించాడు. బండెనక బండి అంటూ గజ్జెకట్టిన గళం మూగబోయింది. భద్రం కొడుకో అని జాగ్రత్త చెప్పిన చైతన్య జ్వాల మరలిరాని లోకాలకు వెళ్లిపోయింది. నీ పాదం మీద పుట్టుమచ్చనై అంటూ వందల ఉద్యమాలు.. వేల ఆందోళనల్లో కదంతొక్కిన ప్రజా యుద్ధ నౌక ప్రస్థానం ముగిసింది. పెత్తందారీల పాలిట బందూకుగా.. అణగారిన వర్గాలకు బాసటగా నిలిచిన గుమ్మడి విఠల్ అలియాస్ గద్దర్( (74) కన్నుమూశారు. ఛాతీ నొప్పితో జూలై 20న హైదరాబాద్ అమీర్‌పేట లోని అపోలో స్పెక్ట్రా ఆస్పత్రి లో చేరిన ఆయన ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు తుది శ్వాస విడిచారు. ఆరోగ్యం కుదుటపడింది.. రెండు, మూడు రోజుల్లో డిశ్చార్జి అవుతారని భావిస్తుండగా.. అభిమానులను విషాదంలో ముంచెత్తుతూ లోకం వీడారు. గద్దర్‌కు గురువారం బైపాస్ సర్జరీ చేశామని అపోలో స్పెక్ట్రా సీనియర్ కార్డియాలజిస్టు డాక్టర్ దాసరి ప్రసాదరావు తెలిపారు. గద్దర్ చాలాకాలంగా ఊపిరితిత్తులు, మూత్రాశయ సంబంధిత వ్యాధులతో ఇబ్బందిపడుతున్నారని పేర్కొన్నారు. ఆదివారం బీపీ పెరగడంతో పాటు షుగర్ లెవల్స్ ఒక్కసారిగా పడిపోయాయని, పలు అవయవాలు విఫలమవడం, వయోభార సమస్యలతో మృతి చెందారని

వివరాలు 2లో..

ఆయన..
- హా.. అంటే నవ నాడుల్లో ప్రకంపనం!
- గొంతెత్తి పాడితే అణువణువు ఉత్తేజం!
- ఆ విప్లవ గీతం యువతకు స్ఫూర్తిమంత్రం!
- ఎలుగెత్తే ప్రతి అక్షరం ఓ ధిక్కార స్వరం!
- పెత్తందారులను వణికించిన పాటల అస్త్రం!
- తెలంగాణం వినిపించిన చైతన్య స్వరం!



# ఆర్టీసీ ఉద్యోగులు.. ఇక ప్రభుత్వోద్యోగులు

- ఆర్టీసీ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం.. ఆస్తులన్నీ కార్పొరేషన్‌కే
- ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే ఆర్టీసీ ఉద్యోగులకు పీఆర్సీ: పువ్వాడ
- అంతకు ముందు 10 సిఫార్సులతో ఆర్టీసీ బిల్లుకు గవర్నర్ ఆమోదం
- కారుణ్య నియామకాలకు అవకాశమివ్వాలి: గవర్నర్ తమిళిసై

హైదరాబాద్(శుభ తెలంగాణ): ఆర్టీసీ ఉద్యోగులు ఇక ప్రభుత్వోద్యోగులే..! క్యాబినెట్ ఈ మేరకు చేసిన ప్రతిపాదనలకు ఆరు రోజులకు మోక్షం కలిగింది. అసలు అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెడతారా? అనే అనుమానానికి ఆదివారం తెరదించుతూ గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ ఈ బిల్లును ఆమోదించడంతో.. అసెంబ్లీలో ప్రవేశపెట్టడం, ఏకగ్రీవంగా ఆమోదం పొందడం చకచకా జరిగిపోయాయి. ఇక గవర్నర్ గెజిట్‌ను విడుదల చేయడం అనే లాంఛనం ఒక్కటే మిగిలి ఉంది.

**బిల్లుపై తీవ్ర ఉత్కంఠ**

ముందు నుంచి ఈ బిల్లు విషయంలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. గత నెల 31న రాష్ట్ర మంత్రివర్గం ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించే ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ప్రభుత్వం ఇందుకు సంబంధంచిన ముసాయిదా బిల్లును ఈ నెల 2న రాజ్‌భవన్‌కు పంపినప్పుడు.. గవర్నర్ తమిళిసై పుదుచ్చేరిలో ఉన్నారు. గవర్నర్ బిల్లును ఆమెదించే అవకాశం లేకుండాపోయింది.

వివరాలు 2లో..

రెండ్రోజుల పాటు ముంపు మండలాల్లో
# సీఎం జగన్ పర్యటన..



- ముంపు ప్రాంతాల్లో సీఎం జగన్ పర్యటన షెడ్యూల్ ఖరారు
- ఇటీవల ఏపీలో భారీ వర్షాలు
- గోదావరి పరీవాహక ప్రాంతాల జిల్లాల్లో వరదలు
- ముంపు బాధితులను పరామర్శించనున్న సీఎం జగన్
- ఈ నెల 7, 8 తేదీల్లో పర్యటన

వివరాలు 2లో..

# తెలంగాణ అసెంబ్లీ నిరవధిక వాయిదా



హైదరాబాద్(శుభ తెలంగాణ): :రాష్ట్ర అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ముగిశాయి. కీలకమైన ఆర్టీసీ ఉద్యోగుల విలీన బిల్లుకు ప్రభుత్వం ఆమోదం తెలిపి సభను సభాధ్యక్షుడు నిరవధికంగా వాయిదా వేశారు. ఆగస్టు 3న ప్రారంభమైన సమావేశాలు నాలుగు రోజుల

వివరాలు 2లో..

వచ్చే అసెంబ్లీలో నేను
# ఉండకపోవచ్చు

- అసెంబ్లీలో ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు
- సొంత వాళ్లు కూడా నేను ఓడిపోవాలని కోరుకుంటున్నారు..
- గతేడాది రాజా సింగ్ పై సస్పెన్షన్ విధించిన బీజేపీ



వివరాలు 2లో..

# రాజకీయాలపై విరక్తి కలుగుతోంది



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** స్వార్థ రాజకీయాల కోసం కులాలను అడ్డం పెట్టుకునే నాయకులు సమాజంలో ఉన్నారని, రాజకీయాలపై విరక్తి కలుగుతోందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. కానీ కేసీఆర్ భరతం పట్టడానికే తాను

వివరాలు 2లో..

పాకిస్తాన్‌లో ఘోర రైలు ప్రమాదం..
# 22 మంది మృతి

- పట్టాలు తప్పిన హజారా ఎక్స్ ప్రెస్ లోని 10 బోగీలు
- కరాచీ నుంచి రావల్పిండి వెళుతున్న రైలు
- షహ్‌రా స్టేషన్ వద్ద ఘటన



హైదరాబాద్(శుభ తెలంగాణ): పాకిస్తాన్ లో ఘోర రైలు ప్రమా దం జరిగింది. కరాచీ నుంచి అబోటాబాద్‌కు వెళ్తున్న హజరా ఎక్స్‌ప్రెస్‌లో పది బోగీలు పట్టాలు తప్పాయి. ఈ

వివరాలు 2లో..



# ప్రతిపక్షాలు 'నెగటివ్ పొలిటిక్స్' చేస్తున్నాయి

- 'క్విట్ ఇండియా' నినాదంతో ప్రతిపక్షాలపై ప్రధాని మోదీ విమర్శలు
- అవినీతి, వారసత్వం దేశం నుంచి వెళ్లిపోవాలన్న మోదీ
- 'పని చెయ్యము.. పని చేయనివ్వము' అనే సిద్ధాంతంతో పని చేస్తున్నాయని ఆరోపణ

వివరాలు 2లో..

# గద్దరన్న తో వ్యక్తిగతంగా నాకు ఎంతో సాన్నిహిత్యం ఉంది



హైదరాబాద్(శుభ తెలంగాణ): హైదరాబాదు ఎల్బీ స్టేడియంలో గద్దర్ భౌతికకాయానికి నివాళులు అర్పించిన అనంతరం టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. గద్దర్ తన పాటతో తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చారని కొనియాడారు. ఆయన పాటతో మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిందని అన్నారు. పీడిత ప్రజల గళమై వినిపించారని తెలిపారు. గద్దరన్నతో తనకు వ్యక్తిగతంగా ఎంతో సాన్నిహిత్యం ఉందని... భూమి, ఆకాశం ఉన్నంత వరకు ఆయనిచ్చిన స్ఫూర్తి

వివరాలు 2లో..

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
సోమవారం | మేడ్చల్
7 ఆగస్టు 2023
www.subhatelangana.in


# పొద్దు వాలిపోయింది

- మొదటి పేజి తరువాయి
ప్రకటించారు. బైపాస్ సర్జరీ అనంతరం గద్దర్ కోలుకున్నప్పటికీ ఊపిరితిత్తుల సమస్య( ఉత్పన్నమైందని డాక్టర్ ప్రసాదరావు తెలిపారు. చికిత్స సమయంలో కూడా గద్దర్ పాటలు ( పాడి వినిపించారని చెప్పారు. ఆదివారం ఒక్కసారిగా పరిస్థితి ఆందోళనకరంగా మారిందని.. తీవ్రంగా ప్రయత్నించినా ఫలితం లేకపోయిందన్నారు.

**భౌతికకాయం తరలింపులో గందరగోళం**

గద్దర్ భౌతిక కాయం తరలింపులో ఒకింత గందరగోళం ఏర్పడింది. తొలుత అల్వాల్‌లోని ఇంటికి తీసుకెళ్లాలని కుటుంబ సభ్యులు భావించారు. ఆస్పత్రి వద్దకు భారీగా అభిమానులు చేరుకోవడం.. ఇంటి వద్ద తగిన స్థలం లేకపోవడంతో నిర్ణయం మార్చుకున్నారు. పలువురి సూచనల మేరకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌కు తీసుకెళ్లాలనుకున్నారు. ఇంతలో గద్దర్ ఆడిపాడిన, ఆయనకు ఎంతో ఇష్టమైన నిజాం కాలేజీ గ్రౌండ్‌కు తీసుకెళ్తే బాగుంటుందని కొందరు కళాకారులు చెప్పడంతో ఆ దిశగానూ ఆలోచన చేశారు. అక్కడా అభిమానులను అదుపు చేయడం కష్టమని, చివరకు ఎల్బీ స్టేడియానికి తీసుకెళ్లాలని కాంగ్రెస్ పెద్దలు సూచించినట్లు తెలిసింది. సాయంత్రం. 5.30కు స్టేడియంకు తీసుకువచ్చారు. కాగా, ఎల్బీ స్టేడియంలో గద్దర్ మృతదేహాన్ని ఉంచేందుకు ప్రభుత్వం తొలుత అంగీకరించ లేదని కథనాలు వచ్చాయి. దీంతోనే టీపీసీసీ చీఫ్ రేవంత్ చొరవ చూపి స్టేడియం గేట్లు తీసుకుని లోపలకు వెళ్లి ఏర్పాట్లు చేశారని తెలిసింది. మరోవైపు గద్దర్ భౌతిక కాయాన్ని మైదానం మధ్యలో వేదిక నిర్మించి ప్రజల సందర్శనార్థం ఉంచారు. కవులు, కళాకారులు, వివిధ పార్టీ నాయకులు, సినీ ప్రముఖులు, అభిమానులు భారీగా తరలివచ్చారు. గద్దర్ భౌతిక కాయాన్ని సోమవారం మధ్యాహ్నం 12 గంటల వరకు ఎల్బీ స్టేడియంలో ఉంచనున్నారు. 2 గంటల తర్వాత అంతిమ యాత్ర ప్రారంభమవుతుంది. ఎల్బీ స్టేడియం నుంచి బషీర్‌బాగ్ చౌరస్తా, జగ్జీవన్‌రామ్ విగ్రహం వీదుగా గన్‌పార్క్ వైపు సాగనుంది. అమరవీరుల స్థూపం, అంబేడ్కర్ విగ్రహం వద్ద కాసేపు ఉంచుతారు. అనంతరం అల్వాల్ భూదేవినగర్‌లోని నివాసానికి తరలిస్తారు. గద్దర్ స్థాపించిన మహాబోధి పాఠశాలలో అంత్యక్రియలకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన అల్లుడు డాక్టర్ కె.శ్రీకాంత్ వెల్లడించారు.

# ఆర్టీసీ ఉద్యోగులు.. ఇక ప్రభుత్వోద్యోగులు

- మొదటి పేజి తరువాయి
శుక్రవారం అర్ధరాత్రి నుంచి రాజ్‌భవన్-ప్రభుత్వం మధ్య ఈ విషయంలో ఉత్తరప్రత్యుత్తరాలు జరిగాయి. గవర్నర్ లేవనెత్తిన సందేహాలను ప్రభుత్వం నివృత్తి చేసింది. బిల్లు ఆమోదంలో ఆలస్యంపై మంత్రులు విమర్శలు గుప్పించగా.. ఆర్టీసీ కార్మికులు శనివారం ఏకంగా రాజ్‌భవన్‌కు భారీ ర్యాలీ తీశారు. ఆదివారంతో అసెంబ్లీ సమావేశాలు ముగుస్తుండడంతో ఓ దశలో ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టడంపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. గవర్నర్ తమిళిసై ఆదివారం ఉదయం పుదుచ్చేరి నుంచి హైదరాబాద్ చేరుకున్నారు. ఆ తర్వాత ఆగమేఘాల మీద ఆర్టీసీ, రవాణా అధికారులు, యూనియన్లతో సమావేశమయ్యారు. గవర్నర్ సందేహాలపై రవాణా, ఆర్టీసీ అధికారులు వివరణ ఇచ్చారు. ఆ తర్వాత గవర్నర్ ఆ బిల్లుపై సంతకం చేస్తూ.. ఉద్యోగుల ప్రయోజనాలు, ఆస్తుల పరిరక్షణ వంటి అంశాలపై ప్రభుత్వానికి పది సిఫార్సులు చేశారు.

**అసెంబ్లీలో ఏకగ్రీవంగా..**

గవర్నర్ సంతకం అవ్వగానే.. శాసనసభ, మండలిలో ఈ బిల్లు ఆగమేఘాల మీద ఆమోదం పొందింది. రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఈ బిల్లును శాసన సభలో ప్రవేశపెట్టారు. ఆర్టీసీ విలినానికి సంబంధించి బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులకు రావలసిన రెండు పీఆర్సీలు, పీఎఫ్ బకాయిలు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌కు సంబంధించి ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలన్నారు. రోజూవారీగా పనిచేస్తున్న ఉద్యోగులను కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈటల లేవనెత్తిన ప్రశ్నలకు మంత్రి పువ్వాడ సమాధానమిచ్చారు. ఆర్‌టీసీ ఉద్యోగులను ప్రభుత్వోద్యోగులుగా పరిగణించిన తర్వాత వారికి రూల్స్ రూపొందుతాయని స్పష్టంచేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే విధంగానే ఆర్టీసీ ఉద్యోగులకు పీఆర్సీ ఉంటుందన్నారు. ఉద్యోగులకు ప్రభుత్వమే జీతాలు చెల్లిస్తుందని, ఆదాయం మాత్రం కార్పొరేషన్‌కే చెందుతుందని వివరించారు. కార్పొరేషన్ కొనసాగుతుందని, ఆర్టీసీ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను కార్పొరేషన్ చెల్లిస్తుందని,
రిటైర్మెంట్ ప్రయోజనాలకు సంబంధించి నియమనిబంధనలు త్వరలో రూపొందిస్తామని తెలిపారు. ఇదివరకే ఉన్న ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలను, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను కొనసాగిస్తామని పువ్వాడ స్పష్టం చేశారు.
కాగా.. అసెంబ్లీ సమావేశాల చివరిరోజైన ఆదివారం శాసనసభలో మూడు బిల్లులు ఆమోదం పొందాయి. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే బిల్లుతో పాటు మునిసిపాలిటీ, పంచాయతీ రాజ్ సవరణ బిల్లులు కూడా పాస్ అయ్యాయి. బాన్సువాడ మునిసిపాలిటీ నుంచి కొయ్యగుట్ట తండా వార్డును వీడదీసి గ్రామపంచాయతీగా, ఆలేరు మునిసిపాలిటీ నుంచి సాయిగూడెంను వేరుచేసి గ్రామపంచాయతీగా ఏర్పాటు చేసేందుకు సభ ఆమోదం తెలిపింది.

# సింగరేణి విద్యా సంస్థల్లో పర్యావరణ కెప్టెన్ల ఎంపిక.



విద్యాసంస్థల్లో పర్యావరణంపై ప్రత్యేక సిలబస్
పాఠశాల పీఈటి సారథ్యంలో కార్యక్రమాలు
ఏడాది పొడవునా పర్యావరణ చైతన్య కార్యక్రమాలు
సంస్థ డైరెక్టర్ పర్సనల్ మరియు ఫైనాన్స్ ఎన్ బలరామ్.

**భద్రాద్రి కొత్తగూడెం** : సింగరేణి విద్యా సంస్థ ఆధ్వర్యంలో ఆరు జిల్లాల్లో నిర్వహిస్తున్న అన్ని కళాశాలలు, పాఠశాలల్లో పర్యావరణ అవగాహన, చైతన్యం పై ప్రత్యేక సిలబస్ ను బోధించనున్నామని సింగరేణి సంస్థ డైరెక్టర్ పర్సనల్ మరియు ఫైనాన్స్ ఎన్.బలరామ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.ఏడాది పొడవున అనేక పర్యావరణ హిత కార్యక్రమాలు నిర్వహించడం కోసం ప్రతి తరగతి నుంచి ఒక చురుకైన విద్యార్థిని పర్యావరణ కెప్టెన్ గా ఎంపిక చేస్తున్నామని, పాఠశాల లేదా కళాశాల వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.నేటి బాలలే రేపటి పౌరులు కనుక చిన్నతనం నుంచే పర్యావరణపైన అభిమానం, చైతన్యం కలిగించడం కోసం ఈ బృహత్ కార్యక్రమం చేపట్టినట్టు ఆయన పేర్కొన్నారు. దేశంలో ఇలా పర్యావరణ కెప్టెన్లను విద్యా సంస్థల్లో నియమించడం అత్యంత అరుదని.. సింగరేణి కాలరీస్ పర్యావరణహిత చర్యల్లో భాగంగా పిల్లల్లో పర్యావరణ స్పృహను కల్పించడం.. తద్వారా వారి తల్లిదండ్రుల ఆలోచన దృక్పథంలో మార్పును తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. సింగరేణి విద్యాసంస్థలవారు పర్యావరణ పై స్ఫూర్తిదాయకంగా వివరించేందుకు పర్యావరణ సంస్థలైన డబ్ల్యు డబ్ల్యు ఎఫ్, బర్డ్ వాచర్స్, తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖల నుండి సమాచారాన్ని మరియు బోధనాంశాలను సేకరించి సిలబస్ను రూపొందిస్తున్నారని తెలిపారు. ప్రతివారం ఏదో ఒక పర్యావరణ హిత కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. వీటిలో క్విజ్, వ్యాసరచన కార్యక్రమాలు, విద్యార్థులకు పర్యావరణ పర్యటనలు, పర్యావరణ సంబంధించిన ముఖ్య దినాలను విద్యాసంస్థల్లో ఉత్సవాలుగా నిర్వహించడం, విద్యాసంస్థలు ప్లాస్టిక్ సంపూర్ణ నిషేధం వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. సింగరేణి సంస్థ ఇప్పటికే పర్యావరణహితంగా మైనింగ్ నిర్వహిస్తుందని, సింగరేణి వ్యాప్తంగా ఆరు కోట్లకు పైగా మొక్కలు నాటడంతో ఈ ప్రాంతం మొత్తం పచ్చదనంతో కళకళలాడుతోందన్నారు. డైరెక్టర్ ఆదేశాల మేరకు జనరల్ మేనేజర్ సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలలు కళాశాలలకు ఆదివారం నాడే సూచనలు జారీ చేశారు.

## సాయి యాదవ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్....





**సికింద్రాబాద్,ఆగస్టు6,(శుభ తెలంగాణ)**సాయి యాదవ్ పుట్టినరోజు సందర్భంగా శనివారం తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ సాయి యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే డిప్యూటీ స్పీకర్ పద్మారావు కుమారుడు రామేశ్వరరావు గౌడ్ ఎంతో ప్రేమగా సాయి యాదవ్ కి సన్మానించి ప్రత్యేకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సాయి యాదవ్ మాట్లాడుతూ డిప్యూటీ స్పీకర్ కు మరియు వారి కుమారుడు రామేశ్వరరావు గౌడ్ ల కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ బీ ఈ టి చైర్మన్న వీన్ నాయక్, రంజిత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు...

## వీధులను శుభ్రం చేసిన పాలకవర్గం సభ్యుడు

ములుగు : ములుగు జిల్లా మండల కేంద్రమైన వెంకటాపురం మేజర్ పంచాయతీ ఏడవ వార్డులో నెలకోనీ వున్న పారిశుధ్య పనులను వార్డు సభ్యులు ఉదయ్ కిరణ్ ఆదివారం శ్రమదానంతో శుభ్రం చేశారు తన వార్డు పరిధిలోని విధుల్లో స్వయంగా బీజింగ్ పౌడర్ చల్లి వీధి ప్రజల మన్ననలను పొందారు ప్రతి ఒక్కరూ చెత్తను రోడ్లపై వేయరాదని పంచాయతీ కార్మికుల సమ్మె కారణంగా ప్రజలు పారిశుద్ధ్య పట్ల అప్రమత్తంగా ఉండి సహకరించాలన్నారు ఈ సందర్భంగా తన వార్డు వీధుల్లోని ప్రజలకు అవగాహన కల్పించారు తానే స్వయంగా శ్రమదానంతో పారిశుద్ధ్య పనులతో పాటు బ్లీచింగ్ పౌడర్ చల్లటం పట్ల పలువురు వార్డు సభ్యుడు ఉదయ్ కిరణ్ ను అభినందించారు

## లాయర్ల ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ ఆధ్వర్యంలో టేబుల్ సమావేశం....



**హైదరాబాద్, ఆగస్టు 6,(శుభ తెలంగాణ)**
సోమాజిగూడ ప్రెస్ క్లబ్ హైదరాబాదులో బీసీ శక్తి సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం పిట్ల నగేష్ ముదిరాజ్ అధ్యక్షులు అదేవిధంగా నాగుల శ్రీనివాస్ యాదవ్ కన్వీనర్,మరియు హై కోర్టు ప్రముఖ న్యాయవాది,మరియు లాయర్ల ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యకూడు ఐతనబోయిన రామారావు,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సామూల్ రోలిన్,నరి సామి,బోయగోపి,నాగేశ్వరరావు మాట్లాడుతూ కుల సంఘాల మరియు 25 సామాజిక ఉద్యమ సంఘాలు పాలుపంచుకున్న ఈ సమావేశంలో వివిధ రాజకీయ సామాజిక తీర్మానాలను చేయడం జరిగింది.అందులో ముఖ్యంగా బీసీ ముఖ్యమంత్రిని ప్రకటించిన పార్టీకి మరియు ఎక్కువ ఎమ్మెల్యే ఎంపీ సీట్లు కేటాయించాలని వారు కోరడమైనది,జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలు ఎన్నో సంవత్సరాలుగా అణిచివేతకు గురవుతున్నారని ఆవేదన చెందారు,ఏ పార్టీ అయితే బీసీలకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటిస్తారో ఆ పార్టీకి బీసీలు ఓట్లు వేసి మద్దతిచ్చి గెలిపించి నిరూపించుతామని అదేవిధంగా వచ్చే సార్వత్రిక మరియు అసెంబ్లీ ఎలక్షన్లో మన బీసీ అభ్యర్థులను గెలిపించి చట్టసభలకు ఎక్కువమందిని పంపించే బాధ్యత ప్రతి బీసీ ఓటరు ప్రతిన పూనాలని,అదేవిధంగా రాబోయే ఎలక్షన్లలో బడ్జెట్లో 27% బీసీలకు కేటాయింపులు ఉండాలని ఆ దిశగా అన్ని పార్టీలు తగిన రాజకీయ ప్రకటన చేయాలని,సెంట్రల్ బడ్జెట్ ఐదు లక్షల కోట్ల రూపాయలు బీసీ అభివృద్ధికి కేటాయించాలని ,బీసీ బందును రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి కులాలకు అతీతంగా ఇవ్వాలని ,ప్రతి ఒక్క బీసీ కుటుంబాలకు 10 లక్షల రూపాయలు ఇవ్వాలని బీసీ కార్పొరేషన్ ,ఎంబీసీ కార్పొరేషన్ వివిధ 18 కార్పొరేషన్లకు వెంటనే నిధులు కేటాయించాలని బీసీ సాధికారతకు రాష్ట్రస్థాయి బీసీ భవన్ ను నిర్మించాలని తీర్మానం చేయడం జరిగింది .పై డిమాండ్లను ఏ పార్టీ అయితే అమలు చేయదో ఆ పార్టీలను ఓడించే దిశగా బీసీలు పావులు కదుపుతామని అందరూ ఏకతాటిపై నినదించడం జరిగింది .

# గద్దరన్న తో వ్యక్తిగతంగా నాకు ఎంతో సాన్నిహిత్యం ఉంది

- మొదటి పేజి తరువాయి
ఉంటుందని రేవంత్ రెడ్డి భావోద్వేగాలకు గురయ్యారు. తుది దశ తెలంగాణ ఉద్యమం కోసం చివరి శ్వాస వరకు పరితపించారని వెల్లడించారు. తనలాంటివారికి ఉద్యమస్ఫూర్తిని నింపిన కవి, కళాకారుడు గద్దర్ అని కొనియాడారు. దొరల నుంచి తెలంగాణను కాపాడాలని తుది దశ ఉద్యమానికి అండగా నిలబడ్డారని కీర్తించారు. రాహుల్ గాంధీకి గద్దరన్న పెట్టిన ముద్దు తడి ఇంకా ఆరలేదని రేవంత్ పేర్కొన్నారు. ఇటీవల ఓ సభలో రాహుల్ ను
గద్దర్ ఆప్యాయంగా హత్తుకుని ముద్దు పెట్టిన విషయాన్ని రేవంత్ ప్రస్తావించారు. ఇవాళ గద్దరన్న భౌతికంగా మన మధ్య లేకపోవడం బాధాకరమని అన్నారు.
కాగా, గద్దర్ మృతి పట్ల కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తదితరులు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

# వచ్చే అసెంబ్లీలో నేను ఉండకపోవచ్చు

**హైదరాబాద్** :అసెంబ్లీ సమావేశాలలో బీజేపీ బహిష్కృత నేత, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సంచలనంగా మారాయి. వచ్చే ఎన్నికల తర్వాత తాను అసెంబ్లీకి రాకపోవచ్చని అన్నారు. ఎన్నికలలో తన ఓటమిని కోరుకునే వారి సంఖ్య పెరిగిందని చెప్పారు. ఇతర పార్టీల నేతలతో పాటు సొంత పార్టీ నేతలు కూడా తాను ఓడిపోవాలని కోరుకుంటున్నారని చెప్పారు. ఈ క్రమంలో తెలంగాణలో ఏర్పడే ప్రభుత్వం ఆశీస్సులు తన నియోజకవర్గ ప్రజలపై ఉండాలని కోరుకుంటున్నట్లు రాజా సింగ్ చెప్పారు. ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి.
జంటనగరాల్లో రాజాసింగ్ కు బీజేపీ శ్రేణుల్లో ఫాలోయింగ్ చాలా ఎక్కువ.. గతేడాది మహమ్మద్ ప్రవక్తపై చేసిన వ్యాఖ్యలు రాజాసింగ్ ను చిక్కుల్లో నెట్టాయి. ఈ వ్యాఖ్యలను సీరియస్ గా తీసుకున్న బీజేపీ హైకమాండ్.. రాజాసింగ్ ను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. శాసన సభాపక్ష నేత పదవి నుంచి కూడా తొలగించింది. ఈ వ్యాఖ్యలపై కేసు నమోదు కావడంతో జైలుకు వెళ్లిన రాజాసింగ్, బెయిల్ పై బయటకు వచ్చారు. అప్పటి నుంచి పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్న రాజాసింగ్ తాజాగా అసెంబ్లీ వేదికగా చేసిన వ్యాఖ్యలపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరుగుతోంది.

# తెలంగాణ అసెంబ్లీ నిరవధిక వాయిదా

- మొదటి పేజి తరువాయి
పాటు జరిగాయి. సీఎం ప్రసంగం ముగిసిన అనంతరం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తూ పువ్వాడ అజయ్ కుమార్ బిల్లును ప్రవేశపెట్టగా శాసనసభ ఆమోదించింది. గవర్నర్? తిప్పి పంపిన బిల్లులకు సైతం ఆమోద ముద్ర వేశారు. వాయిదాకు ముందు ప్రజా గాయకుడు గద్దర్?సేవల్ని గుర్తు చేసుకున్నారు.

# ప్రతిపక్షాలు 'నెగటివ్ పాలిటిక్స్' చేస్తున్నాయి

**హైదరాబాద్** :ప్రతిపక్షాల 'ఇండియా' కూటమిని ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర విమర్శలు చేశారు. అవినీతి, వారసత్వ, బుజ్జగింపు రాజకీయాలు దేశం నుంచి వెళ్లిపోవాలని (క్విట్ ఇండియా) అన్నారు. ఈ రోజు దేశవ్యాప్తంగా 508 రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన తర్వాత ప్రధాని మాట్లాడారు. "అవినీతి, వారసత్వం, బుజ్జగింపు రాజకీయాలు వెళ్లిపోవాలని.. క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో ఇప్పుడు దేశం మొత్తం చెబుతోంది" అని మోదీ అన్నారు. ప్రతిపక్షాలు 'నెగటివ్ పాలిటిక్స్' చేస్తున్నాయని మండిపడ్డారు. 'తాము పని చెయ్యము.. ఇతరులను పని చేయనివ్వము' అనే సిద్ధాంతంతో కొన్ని ప్రతిపక్షాలు పని చేస్తున్నాయని ఆరోపించారు. "ప్రతికూల రాజకీయాలకు అతీతంగా.. అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ సానుకూల రాజకీయాల బాటలో మేం పయనిస్తున్నాం. ఇప్పుడు మొత్తం ప్రపంచం దృష్టి భారత దేశంపైనే ఉంది. 'అభివృద్ధి చెందిన దేశం'గా మారాలనే లక్ష్యంతో దేశం దూసుకెళ్తోంది. భారతీయ రైల్వే చరిత్రలో కొత్త అధ్యాయం ప్రారంభమవుతోంది" అని అన్నారు.

# పాకిస్తాన్‌లో ఘోర రైలు ప్రమాదం.. 22 మంది మృతి

- మొదటి పేజి తరువాయి
చెందారు. 100 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. దక్షిణ పాకిస్తాన్‌లోని నవాబ్‌షా ప్రాంతంలోని సర్హారీ రైల్వే స్టేషన్ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే సహాయక బృందాలు ఘటనాస్థలానికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టాయి. హైదరాబాద్, సక్రంద్ నుంచి ఆర్మీ హెలికాప్టర్లు ఘటనా స్థలానికి చేరుకున్నట్లు అధికారులు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారిని నవాడ్‌షా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రమాదం నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తగా సింధ్ ప్రాంతంలో రైళ్ల రాకపోకలను అధికారులు నిలిపివేశారు.

# రెండ్రోజుల పాటు ముంపు మండలాల్లో సీఎం జగన్ పర్యటన..


**నేటి** నుంచి సీఎం జగన్ వరద ప్రభావిత, ముంపు మండలాల్లో పర్యటిం చనున్నారు. రేపు, ఎల్లుండి రెండు రోజులపాటు సీఎం పర్యటించనున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, ఏలూరు, అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సీఎం పర్యటించనున్నారు. రేపు ఉదయం 9:30 నిమిషాలకు తాడేపల్లి నుంచి సీఎం బయలుదేర నున్నారు. 10:30 గం.కు అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం కోతులగుట్ట గ్రామానికి ముఖ్యమంత్రి చేరుకోనున్నారు. 11 గంటలకు కోనవరం బస్టాండ్ సమీపంలో వేదిక దగ్గర వరద బాధిత కుటుంబాలను పరామర్శించునున్నారు. అక్కడ కూనవరం, వీఆర్ పురం మండలాల బాధితులతో ఇంటరాక్షన్ అవ్వనున్నారు ముఖ్యమంత్రి జగన్. మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో కుక్కునూరు మండలం గుమ్మిగూడెం గ్రామానికి సీఎం చేరుకోనున్నారు. అరగంట పాటు గ్రామంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించనున్నారు. అక్కడే వరద బాధిత కుటుంబాలతో సీఎం ఇంట్రాక్షన్ కానున్నారు. ఆ తర్వాత సాయంత్రం నాలుగున్నర గంటలకు రాజమండ్రి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు చేరుకోనున్నారు ముఖ్యమంత్రి జగన్. అక్కడ స్థానిక నాయకులతో సమావేశం కానున్నారు. రాత్రికి రాజమండ్రిలో విడిది చేయనున్నారు. ఎల్లుండి ఉదయం 10 గంటలకు అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం గురజపు లంకకు చేరుకోనున్నారు. అక్కడ వరద బాధిత కుటుంబాలను సీఎం పరామర్శించనున్నారు. అనంతరం రామాలయంపేట గ్రామం తానేలంకకు చేరుకుని.. అయినవిల్లి మండలం, తోటరాముడివారిపేటలో బాధితులతో సీఎం ఇంట్రాక్షన్ కానున్నారు. అనంతరం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో తాడేపల్లికి ముఖ్యమంత్రి తిరుగు ప్రయాణం కానున్నారు.

# రాజకీయాలపై విరక్తి కలుగుతోంది

- మొదటి పేజి తరువాయి
ఇంకా కొనసాగుతున్నానని చెప్పారు. సికింద్రాబాద్ రాజరాజేశ్వరి గార్డెన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మున్నూరు కాపు సంఘం సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ తెలంగాణలో ఏ కులం వారు కూడా సంతోషంగా లేరన్నారు. హిందూ సమాజాన్ని కాపాడుతూ ధర్మ పరిరక్షణకై కులాలకు అతీతంగా, బీజేపీ కార్యకర్తగా తాను పనిచేసినట్లు తెలిపారు. ఆత్మగౌరవం పేరుతో భవనాలు ఇచ్చి ఓట్లు వేయించుకోవడం ఇతర పార్టీలకు అలవాటుగా మారిందని, ఈ కల్చర్‌ను తీసివేయాలని చెప్పారు. సీఎం కేసీఆర్ కుల సంఘాలను కూడా విడదీసి రాజకీయం చేస్తున్నారని, కులాలను, యూనియన్లను, ఉద్యోగస్తులను చీల్చి పాలిస్తున్నారని ఆరోపించారు. ప్రశ్నించే ధైర్యం ఉన్న వారే మున్నూరు కాపులన్నారు. అక్బరుద్దీన్ ఓవైసీ అసెంబ్లీ సాక్షిగా మళ్లీ కేసీఆర్ సీఎం అవుతారని చెప్పడం సిగ్గుచేటని, దీంతో ఎంఐఎం, బీఆర్ఎసలు ఒక్కటేని మరోసారి స్పష్టమైందని తెలిపారు. కుటుంబ పాలన అంతం కావాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా గొంతుక

## ప్రజల కోసం జీవించిన గద్దర్



**శుభ తెలంగాణ :** ప్రజా యుద్ధ నౌకగా ప్రజలచే గుర్తించబడిన గద్దర్ గుండె పోటు తో మరణించటం పట్ల యంసిపిఐయు తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నది. గద్దర్ ప్రజా క్షేత్రంలోకి వచ్చి ప్రజా జీవితం గడుపు తున్నప్పుడు కూడా కేసులు విచారణలు తనను వెంటాడటం తనపై దాడి చేసి చంపటానికి ప్రయత్నం పై విచారణ కోసం అనేక రాజకీయ పార్టీలతో ఆయన అప్పీలు చేసుకోవడం అది జరుగకుండా ఉండటం ఆయన కాంగ్రెస్, బిజెపి అనే తేడా లేకుండా ఆయా పార్టీల అగ్ర నేతలను కలిసి తన వ్యధను చెప్పు కొన్నప్పటికీ సరైన పరిష్కారం దొరక్క పోవటం దృరదృష్టకరం ఈ పరిస్థితిలో ఆయన అనేక ఒత్తిడులకు లోనై 20 రోజుల క్రితం గుండె పోటు కు గురై ఆసుపత్రిలో చేరి సర్జరీ చేసినప్పటికీ తనకు ఉన్న అనేక ఆరోగ్య సమస్యలతో ఈరోజు మధ్యాహ్నం మరణించటం ద్రిగ్బాంతి కలిగించిన వార్త అని వారి మృతి పట్ల యంసిపిఐయుగ్రేటర్ హైదరాబాద్ కమిటీ తరుపున ప్రగాఢ సంతాపం వారి కుటుంబ సభ్యులకు, మిత్రులకు సానుభూతి తెలియచేస్తుంది.

## లైఫ్ లైన్ హాస్పటల్ అధినేత పేరం రాజా నంద రెడ్డి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన తెలిపారు

**శుభ తెలంగాణ :**సీజనల్ వ్యాధుల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండి ప్రాథమిక దశలోనే వైద్య సేవలు అందిస్తే వ్యాధులు బారిన పడకుండా ప్రజలను కాపాడవచ్చు అని నరసరావుపేటలోని లైఫ్ లైన్ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ అన్నారు లైఫ్ లైన్ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ పేరం రాజనందారెడ్డి అన్నారు. మండలంలోని సాతులూరు జిల్లా పరిషత్ పాఠశాలలో నాదెండ్ల మండల ఆర్ఎంపి పిఎంపి వైద్యులకు సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సును ఆదివారం నిర్వహించారు డాక్టర్ రాజ నందా రెడ్డి నియోనెటాలజిస్ట్ డాక్టర్ రాజ్యలక్ష్మి గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రసన్నలక్ష్మి పాల్గొని పలు అంశాలపై అవగాహన కల్పించారు అనంతరం సీనియర్ ఆర్ఎంపీ పీ ఎంపీ వైద్యులను ఘనంగా సన్మానించారు డాక్టర్ రాజనంద రెడ్డి డాక్టర్ రాజ్యలక్ష్మి డాక్టర్ ప్రసన్న లక్ష్మీ లను సంఘం తరఫున సన్మానం చేశారు. కార్యక్రమ%శీ%లో డివిజన్ అధ్యక్షుడు షేక్ బాజీ కమ్యూనికేటర్ ఆరేటి నాగేశ్వర రావు నాదెండ్ల రూరల్ మండలాల అధ్యక్షులు షేక్. నాగుర్ వలి ఎస్.రాజు కార్య దర్శి ఆవుల శ్రీనివాసరావు ఉపాధ్యక్షుడు జగన్ మోహన్ రావు బి.రామారావు ట్రేజరర్ హనుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యాలయం పత్రికా సమావేశంలో పాల్గొన్న

గుంటూరు జిల్లా కార్యదర్శి తోట రాజా రమేష్

**శుభ తెలంగాణ** :చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి తోట రాజా రమేష్ మాట్లాడుతూ ఈనెల ఏడవ (7)తారీకు అనగా సోమవారం గుంటూరు జిల్లా లోని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వారితో జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం జరుగును ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా పార్టీ పి ఎ సి చైర్మన్ నాదెండ్ల మనోహర్ హాజరవడం జరుగుతుందని వారితోపాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ రాష్ట్ర కార్యదర్శులు నాయబ్ కమాల్ జిలాని చేనేత విభాగ చైర్మన్ చల్లపల్లి శ్రీనివాస్ హాజరవడం జరుగుతుంది అని అన్నారు. కనుక చిలకలూరిపేట నియోజకవర్గం లోని ఎస్సీ ఎస్టీ మైనార్టీ బిసి సోదర సోదరీమణులను మరియు గడచిన స్థానిక సంస్థల్లో మన పార్టీ తరఫున పోటీ చేసిన అభ్యర్థులు అందరూ ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావలసిందిగా కోరడం జరుగుతుందని అన్నారు ఈ సమావేశంలో సంయుక్త కార్యదర్శి షేక్ సుభాని చిలకలూరిపేట మండల అధ్యక్షులు పఠాన్ ఖాదర్బాషా చిలకలూరిపేట నియోజకవర్గ నాయకులు షేక్ మునీర్ హసన్ పాల్గొన్నారు. సమయం: ఉదయం 10 గంటలకు

స్థలం: ఏ కన్వెన్షన్ అమరావతి రోడ్హిందూ ఫార్మసీ కాలేజ్ ఎదురు గుంటూరు.

## గద్దర్ మృతి విప్లవోద్యమానికి తీరని లోట :ఎర్ర కృష్ణ జాంభవ్....

**దేవరకొండ,ఆగస్టు 6(శుభ తెలంగాణ)**ప్రజా కవి, గాయకుడు, బడుగు,బలహీనవర్గాల విప్లవ స్ఫూర్తిసుదీర్ఘ కాలం పాటు విప్లవోద్యమం తో పాటు ప్రజా ఉద్యమాలలో సాంస్కృతిక ఉద్యమాన్ని రగిలించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బుల్లెట్ లను సైతం లెక్కచేయకుండా అలుపెరగని ప్రజా యుద్ధ పోరాట యోధుడు గద్దర్ మృతి చెందడం అత్యంత విషాదకరమని బి ఎస్ పి దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జి ఎర్ర కృష్ణ జాంభవ్ ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఎర్ర కృష్ణ జాంభవ్ మాట్లాడుతూ గద్దర్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నామని గద్దర్ కు జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు భారతదేశ వ్యాప్తంగా పేరు భావించబడిన గద్దర్ మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని మొదలుపెట్టిన గద్దర్ తెలంగాణలో ప్రజాస్వామ్యంతో పాటు తెలంగాణ వనరులు మాకే తగ్గాలని ,మా నీళ్లు ,మా నిధులు మాకే దక్కాలని గొంతు ఎత్తి ప్రతినిత్యం పాట పాడే ప్రజా గాయకుడు మూగబోవడం ప్రజా సమస్యలను పాలకులకు చేరవేయడంలో గద్దర్ పోరాటం మరువలేనిది అన్నారు.

# అమరవీరుల స్ఫూర్తితో ప్రజల పక్షాన పోరాడుదాం

- అమరవీరుల స్ఫూర్తితో ప్రజల పక్షాన పోరాడుదాం
- ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్ పిలుపు
- ప్రజా యుద్ధ నౌక గద్దర్ గారికి నివాళులర్పించి విజయవంతంగా జరిగిన ఎంసిపిఐ(యు) మియాపూర్ డివిజన్ స్థాయి సమావేశం




**శుభ తెలంగాణ** :అమరవీరుల స్ఫూర్తితో దోపిడి మతోన్మాదానికి వ్యతిరేకంగా సాధారణ ప్రజల పక్షాన ఉండి పోరాడుదామని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వనం సుధాకర్ అన్నారు. ఈరోజు ఎంఏ నగర్ లో యంసిపిఐ(యు) మియాపూర్ డివిజన్ స్థాయి పార్టీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశం ముందుగా యుద్దనౌక, ప్రజా గాయకుడు మరణం పట్ల సమావేశం గద్దర్ గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించింది. ప్రజా ఉద్యమాలకు గద్దర్ మరణం తీరనిలోటని సమావేశం అభిప్రాయపడింది. ఈ యొక్క సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వనం సుధాకర్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో మతోన్మాద అవకాశవాద, రాజకీయాలు రాజ్యమేలుతున్నాయని వీటికి వ్యతిరేకంగా సమీకరించి వారి సమస్యల పరిష్కారం కోసం రాజులేని పోరాటాలు పార్టీ సభ్యులు చేయాలని పిలుపునిచ్చారు. లాసాని రాజు అధ్యక్షతన వహించిన ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదన్ శెట్టి రమేష్ సహాయ కార్యదర్శి అనిల్ కుమార్, కార్యదర్శి వర్గసభ్యులు వి తుకారాం నాయక్, దానయ్య,తాంద్ర కళావతి,పల్లె మురళి ఇస్లావత్ దశరథ్ నాయక్, డి.లక్ష్మి,యన్.గణేష్,వై. రాంబాబు,బి.విమల,రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

మియాపూర్ డివిజన్ కార్యదర్శిగా ఇస్లావత్ దశరథ్ నాయక్ ఎన్నిక

ఎంసిపిఐ(యు) మియాపూర్ డివిజన్ కమిటీకి 25 మంది తోటి సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. డివిజన్ కార్యదర్శిగా ఇస్లావత్ దశరథ్ నాయక్,సహాయ కార్యదర్శిగా పల్లె మురళి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యదర్శి వర్గ సభ్యులుగా డి నరసింహ,డి. మధుసూదన్,లలిత,జి. లావణ్య,జి. శివాని, డివిజన్ కమిటీ సభ్యులుగా ఎండి సుల్తానా బేగం,ధారా లక్ష్మి, ఎన్ నాగభూషణం, టి నర్సింగ్,ఏ శంకర్, ఎం సంతోష్,ఎం చందర్, కోడి పాక రాజు,భూసాని రవి, శంకర్ గౌడ్,అనిత,గౌసియాబేగం లను సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నది.

ఇస్లావత్ దశరథ్ నాయక్
%వీజూ×(ఖ%)మియాపూర్ డివిజన్ కార్యదర్శి
ప్రజా యుద్ధ నౌక గద్దర్ గారికి నివాళులర్పించి విజయవంతంగా జరిగిన ఎంసిపిఐ(యు) మియాపూర్ డివిజన్ స్థాయి సమావేశం అమరవీరుల స్ఫూర్తితో దోపిడి మతోన్మాదానికి వ్యతిరేకంగా సాధారణ ప్రజల పక్షాన ఉండి పోరాడుదామని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వనం సుధాకర్ అన్నారు. ఈరోజు ఎంఏ నగర్ లో యంసిపిఐ(యు) మియాపూర్ డివిజన్ స్థాయి పార్టీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశం ముందుగా యుద్దనౌక, ప్రజా గాయకుడు మరణం పట్ల సమావేశం గద్దర్ గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించింది. ప్రజా ఉద్యమాలకు గద్దర్ మరణం తీరనిలోటని సమావేశం అభిప్రాయపడింది. ఈ యొక్క సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వనం సుధాకర్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో మతోన్మాద అవకాశవాద, రాజకీయాలు రాజ్యమేలుతున్నాయని వీటికి వ్యతిరేకంగా సమీకరించి వారి సమస్యల పరిష్కారం కోసం రాజులేని పోరాటాలు పార్టీ సభ్యులు చేయాలని పిలుపునిచ్చారు. లాసాని రాజు అధ్యక్షతన వహించిన ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదన్ శెట్టి రమేష్ సహాయ కార్యదర్శి అనిల్ కుమార్, కార్యదర్శి వర్గసభ్యులు వి తుకారాం నాయక్, దానయ్య,తాంద్ర కళావతి,పల్లె మురళి ఇస్లావత్ దశరథ్ నాయక్, డి.లక్ష్మి,యన్.గణేష్,వై. రాంబాబు,బి.విమల,రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.
మియాపూర్ డివిజన్ కార్యదర్శిగా ఇస్లావత్ దశరథ్ నాయక్ ఎన్నిక ఎంసిపిఐ(యు) మియాపూర్ డివిజన్ కమిటీకి 25 మంది తోటి సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. డివిజన్ కార్యదర్శిగా ఇస్లావత్ దశరథ్ నాయక్,సహాయ కార్యదర్శిగా పల్లె మురళి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యదర్శి వర్గ సభ్యులుగా డి నరసింహ,డి. మధుసూదన్,లలిత,జి. లావణ్య,జి. శివాని, డివిజన్ కమిటీ సభ్యులుగా ఎండి సుల్తానా బేగం,ధారా లక్ష్మి, ఎన్ నాగభూషణం, టి నర్సింగ్,ఏ శంకర్, ఎం సంతోష్,ఎం చందర్, కోడి పాక రాజు,భూసాని రవి, శంకర్ గౌడ్,అనిత,గౌసియాబేగం లను సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నది.

## వరద ముంపు ప్రాంతాలకు సీఎం జగన్... రేపు ఎల్లుండి పర్యటన... షెడ్యూల్ ఇదే



ముఖ్యమంత్రి పర్యటన షెడ్యూల్

**శుభ తెలంగాణ :**

- సోమవారం ఉదయం 9.30 గంటలకు తాడేపల్లి నుంచి జగన్ బయల్దేరతారు
- 10.30 గంటలకు అల్లూరి జిల్లా కూనవరం మండలం కోతులగుట్ట గ్రామానికి చేరుకుంటారు
- 11 గంటలకు స్థానిక బస్టాండ్ వద్ద కూనవరం, వీఆర్ పురం మండలాల వరద బాధిత కుటుంబాలను సీఎం పరామర్శిస్తారు
- మధ్యాహ్నం 2 గంటలకు కుక్కునూరు మండలం గుమ్ముగూడెం గ్రామానికి జగన్ చేరుకుంటారు
- 20 నిమిషాల పాటు గ్రామంలో వరద ముంపు ప్రాంతాలను పరిశీలించి, బాధిత కుటుంబాలను పరామర్శించారు
- సాయంత్రం 4.30 గంటలకు రాజమండ్రిలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్కు చేరుకుని .. పార్టీ నేతలతో సమావేశమవుతారు. రాత్రికి అక్కడే ముఖ్యమంత్రి బస చేస్తారు.
- మంగళవారం ఉదయం 10 గంటలకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జిల్లా కోనసీమ మండలం ముమ్మిడివరం మండలం గురజపులంకకు చేరుకుని బాధిత కుటుంబాలను పరామర్శిస్తారు
- అనంతరం రామాలయంపేట గ్రామం సమీపంలోని తానేలంక చేరుకుని.. ఐనవిల్లి, తోటరాముడివారి పేటలకు చెందిన బాధితులను సీఎం పరామర్శిస్తారు
- మధ్యాహ్నం ఒంటి గంటకు జగన్ తాడేపల్లి తిరిగి బయల్దేరి వెళతారు

## జనసేన పార్టీ నాయకులు పెంటెల బాలాజి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు




**శుభ తెలంగాణ :**చిలకలూరిపేట పట్టణ 18 వ వార్డు జనసేన పార్టీ నాయకులు వీరమహిళ పెద్దింటి సుమలత పుట్టినరోజు వేడుకలు నియోజకవర్గం నాయకులు పెంటేల బాలాజి గారి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలాజి మాట్లాడుతూ మహిళలను గౌరవించడం వారిని తోబుట్టువులా చూసుకోవడం ఒక్క జనసేన పార్టీ లోనే ఉంటుందని మహిళలను అగౌరవపరచడం తప్పుడు మాటలుతొ అఘాత్యాలు చేస్తున్న ఈ ప్రభుత్వం గద్దె దిగేవరకు, మహిళలకు జగన్ ప్రభుత్వం మద్యపాన నిషేధం చేస్తామని మాట ఇచ్చి తప్పిన ఈ ప్రభుత్వం గద్దె దించేది కూడా ఈ మహిళలే అని విమర్శించారు. అలానే రేపు గుంటూరు నందు %ూ% కన్వెన్షన్ హాలు హిందూ ఫార్మసి కాలేజ్ ఎదురు అమరావతి రోడ్డు లో రాష్ట్ర పి ఏ సి చైర్మన్ నాదెండ్ల మనోహర్ గారి ఆధ్వర్యంలో నిర్వహిచబడుతున్న ఎస్సి ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల ఆత్మీయ సమ్మేళనంకు జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు కార్యకర్తలు సానుభూతి పరులు వేలాది గా తరలిరావాలని నియోజకవర్గం నాయకులు బాలాజీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు ఎస్ ఆర్ శ్రీను భాను హేమంత్ ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి తోట రామాంజనేయులు పెద్దింటి చంద్రశేఖర్ యడ్లపాడు మండల కార్యదర్శి సుబ్బారావు, నాదెండ్ల మండల అధ్యక్షులు కొసన పిచ్చియ్య, మండల కార్యదర్శి నాని చెంచు ఆంజనేయులు చిలకలూరిపేట మండల నాయకులు తిమ్మిశెట్టి కోటేశ్వరరావు అనిల్ కుమార్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నల్లమోతూ వెంకటేశ్వర్లు గారి ఆరోగ్య నిమిత్తంపరామర్శించిన: మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



**శుభ తెలంగాణ** :చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు మామా నల్లమోతూ వెంకటేశ్వర్లు ఆరోగ్య నిమిత్త గుంటూరులో ప్రేవేట్ హాస్పిటల్ న%శీ%దు విచ్చేసి పరామర్శించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాజీ మంత్రి వర్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఈ పరామర్శ కార్యక్రమంలో ఇనగంటి జగదీష్ నల్లమోతూ హరిబాబు తుపాకుల అప్పారావు పోపూరి వెంకయ్య పలువురు నాయకులు విచ్చేసారు.

## ప్రజా గొంతుక

## ప్రజల కోసం జీవించిన గద్దర్



**శుభ తెలంగాణ :** ప్రజా యుద్ధ నౌకగా ప్రజలచే గుర్తించబడిన గద్దర్ గుండె పోటు తో మరణించటం పట్ల యంసిపిఐయు తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నది.
గద్దర్ ప్రజా క్షేత్రంలోకి వచ్చి ప్రజా జీవితం గడుపు తున్నప్పుడు కూడా కేసులు విచారణలు తనను వెంటాడటం తనపై దాడి చేసి చంపటానికి ప్రయత్నం పై విచారణ కోసం అనేక రాజకీయ పార్టీలతో ఆయన అప్పీలు చేసుకోవడం అది జరుగకుండా ఉండటం ఆయన కాంగ్రెస్, బిజెపి అనే తేడా లేకుండా ఆయా పార్టీల అగ్ర నేతలను కలిసి తన వ్యధను చెప్పు కొన్నప్పటికీ సరైన పరిష్కారం దొరక్క పోవటం దృరదృష్టకరం ఈ పరిస్థితిలో ఆయన అనేక ఒత్తిడులకు లోనై 20 రోజుల క్రితం గుండె పోటు కు గురై ఆసుపత్రిలో చేరి సర్జరీ చేసినప్పటికీ తనకు ఉన్న అనేక ఆరోగ్య సమస్యలతో ఈరోజు మధ్యాహ్నం మరణించటం ద్రిగ్బాంతి కలిగించిన వార్త అని వారి మృతి పట్ల యంసిపిఐయుగ్రేటర్ హైదరాబాద్ కమిటీ తరుపున ప్రగాఢ సంతాపం వారి కుటుంబ సభ్యులకు, మిత్రులకు సానుభూతి తెలియచేస్తుంది.

## గద్దర్ కు ఘన నివాళి పేదల దేవుడు ఇక లేరు

- ఉద్యమ గొంతు మూగబోయింది



**శుభ తెలంగాణ :** పేద ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన పేద ప్రజల ఆశాజ్యోతి బడుగు బలహీన వర్గాల బాంధవుడు ప్రజా యుద్ధనౌక గద్దర్ అలియాస్ గుమ్మడి విఠల్ రావు ఆదివారం అనారోగ్య కారణాలవల్ల కన్నుమూశారు ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ వలిగొండ మండల కేంద్రంలో ఘనంగా నివాళులర్పిస్తూ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం పేద ప్రజల దేవుడు లాగా ప్రజలు భావించి ఆశీర్వదించి ఉండడం వలన గద్దర్ ప్రజల ఆశీస్సులు మెండుగా ఉండడంతో అనేకసార్లు చావు దగ్గరికి పోయి తిరిగి బ్రతకడం చివరగా ఆదివారం అనారోగ్య కారణాల వలన చికిత్స పొందుతూ మరణించడం బాధాకరమని గద్దర్ లేని లోటు బడుగు బలహీన వర్గాలు పేద ప్రజలకు తీరని లోటు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల బీసీ సంఘం అధ్యక్షులు సాయిని యాదగిరి, సూరారం మధు, పోలేపాక రాజు, చంద్రగిరి రాము, మిర్యాల భాస్కర్, మల్లికార్జున్, మధు, బుడ్డ బాలయ్య ,బబ్బులు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాకెందుకు పదవులు ఇవ్వరు



- విద్యార్థి ఉద్యమకారులకు ప్రత్యేక కార్యారేషన్ ఏర్పాటు చేయాలి మా భవిష్యత్ కు భరోసా ఇవ్వలేరా?
- విద్యార్థులకు సీఎం కేసీఆర్ హామీ ఇవ్వాలి
- కాకతీయ యూనివర్సిటీ జేపీసీ నేతల డిమాండ్

**శుభ తెలంగాణ :**మలిదశ తెలంగాణ ఉద్యమంలో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థుల పాత్ర గణనీయమైనది. విద్యార్థులతోపాటు యావత్ సమాజాన్ని ఉద్యమంలో మమేకం అయ్యేలా చేశాం. ఉస్మానియా జేఏసీ కన్నా ముందే కేసీఆర్ ను నమ్మి కేయూ జేఏసీ ఏర్పాటు చేశాం. ఆయన దీక్షకు అన్ని సంఘాల తరఫున మద్దతు ప్రకటించాము. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన మా భవిష్యత్తు అంధకారంగా మారిపోయింది. మా త్యాగాలకు గుర్తింపు దక్కకుండా పోయింది. మాతో సమానంగా ఉద్యమంలో పాల్గొన్న ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులకు మాత్రం రాజకీయంగా, నామినేటెడ్ పదవుల్లో విస్తృత అవకాశాలు కల్పించారు. మాకు మాత్రం మొండి చేయి చూపించారు. ఓయూ వాళ్లకు ఒక న్యాయం. మాకు ఒక న్యాయమా?." అని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు ప్రశ్నించారు. ఆదివారం ఇక్కడ సోమాజీగూడలోని హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు. ఓయూ విద్యార్థులతో సమానంగా తమకూ అవకాశాలు కల్పించాలని, తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వామ్యం కల్పించాలని కోరారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమ సమయంలో పోలీసులు, సీమాంధ్ర నాయకుల గూండాల దాడుల్లో గాయాలపాలై నేటికీ అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమకూ హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఎంతో విలువైన సమయాన్ని, వెచ్చించామని, అందుకు తగిన ఫలితాన్ని ఇచ్చేలా సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఎన్నో వర్గాలకు న్యాయం చేస్తున్న కేసీఆర్... విద్యార్థి, ఉద్యమకారులకు ఎందుకు భరోసా ఇవ్వలేకపోతున్నారని ప్రశ్నించారు. జార?ండ్, ఛత్తీస్ ఘడ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ఉద్యమకారులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో కూడా అవకాశాలు కల్పించారని, పెన్షన్ పథకం అమలు అవుతోందని గుర్తు చేశారు. కేయూ జేఏసీ ప్రతినిధులు,తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డా,,చిర్ర రాజు గౌడ్,కే.యూ విద్యార్థి చైర్మన్ డా,, సాధు రాజేష్, ఫిరోజ్, మంద వీరాస్వామి, మాచర్ల శరత్ చంద్ర, విజయ్ ఖన్నా, తిరుపతి యాదవ్, కొమురయ్య, చిరంజీవి, అరూరి రంజిత్, నూటెంకి సతీశ్, దామెర రాజ్ మనోజ్, జున్న రాజు, మేడారపు సుధాకర్, కత్తెరపల్లి దామోదర్, మేడ రంజిత్, వీరస్వామి, సూత్రపు అనిల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఉన్నారు.

## డి.జి (ఐపీఎస్) మాదిరెడ్డి ప్రతాపరెడ్డి నీ సన్మానించిన రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు




**శుభ తెలంగాణ :**కనిగిరి నియోజకవర్గం హనుమంతునిపాడు మండలం హాజీపురం గ్రామానికి చెందిన ఐపిఎస్ ఆఫీసర్ డిజి మాదిరెడ్డి ప్రతాపరెడ్డిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి ఘనంగా సన్మానించారు కనిగిరి ప్రాంతం పర్యటనకు వచ్చిన ఆయనను కలిసిన రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి ముందుగా సత్కరించి సన్మానించారు ఈ సందర్భంగా ఇరువురు కనిగిరి నియోజకవర్గానికి చెందిన వ్యక్తులుగా అదేవిధంగా హనుమంతునిపాడు మండలం వాసులుగా కనిగిరి నియోజకవర్గాన్ని ఏవిధంగా అభివృద్ధి పథంలో నడిపించాలి యువతకు ఉద్యోగ అవకాశాలు విద్యపై అవగాహన పెంచడం వంటి అంశాలపై ఇరువురు చర్చించుకున్నారు అదేవిధంగా రానున్న రోజులలో కనిగిరి ప్రాంతంలో ఇండస్ట్రియల్ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తద్వారా నియోజకవర్గ పరిధిలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని కాబట్టి కనిగిరి ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు నియోజకవర్గానికి చెందిన ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించుకుంటూ ముందుకు సాగాలని అన్నారు ఈ మర్యాదపూర్వక భేటీలో వైసిపి నాయకులు నందనవనం ఎంపిటిసి నారాయణస్వామి, హనుమంత పురం ఎంపిటిసి తిరుపతిరెడ్డి, చిన ఇర్లపాడు సర్పంచ్ ముద్దా బాబు, సీతారాంపురం సర్పంచ్ రవీంద్ర రెడ్డి,ఉపాద్యాయులు వెంకటరామిరెడ్డి, మూలే గోపాల్ రెడ్డి, వద్దెంపుడి శివారెడ్డి, రమణారెడ్డి, తదితులున్నారు.

## రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువును మర్యాదపూర్వకంగా కావలసిన కనిగిరి ఏపీ ఎన్జీవో నేతలు



**శుభ తెలంగాణ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి కనిగిరి ఏపీ ఎన్జీవో సంఘం నేతలు మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిశారు ఈ సందర్భంగా వారు ఏపీఎన్జీవోలకు సంబంధించిన సమస్యలపై ప్రభుత్వానికి విన్నవించాలంటూ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువును కోరారు ఈ సందర్భంగా రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తప్పనిసరిగా ప్రభుత్వ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం మేలు చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తుందని చిన్నచిన్న సమస్యలు ఉంటే వాటిని తప్పనిసరిగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని ద్వారా పరిష్కార మార్గం దొరుకుతుందని ఆయన అన్నారు ఈ సందర్భంగా వారు చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి స్పందించిన తీరులో ఏపీఎన్జీవోస్ అభినందించారు.

## ఆచార్య జయశంకర్ సార్ సేవలు అమూల్యమైనవి




**శుభ తెలంగాణ :**ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ సార్ కన్న కలలు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సాధికారికంగా నెరవేర్చారని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితేనే ఇక్కడి ప్రజల ఇబ్బందులు తొలగిపోతాయని జీవితాంతం కృషి చేసిన జయశంకర్ సార్ ఆశయాలు పదేళ్లలోనే నిజమయ్యాయి అన్నారు కావడం వర్తమాన. చరిత్రలో కళ్ళముందు కనిపించడం గమనించదగింది అన్నారు. జయశంకర్ సార్ జయంతిసదర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ కార్యాలయంలో జయంతి వెడుకులు జరిగాయి ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి చైర్మన్ వకులభరణం కృష్ణ మోహన్ రావు మరియు సభ్యులు, సిహెచ్. ఉపేందర్,అధికార్లు ప్రసాద్ రావు సతీష్ సతీష్ తదితరులు పూల మాలలు వేసి అంజలి గటించారు .ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ వక్లాభరణం తెలంగాణ సిద్ధాంతకర్తగా, యావత్ భారతదేశాన్ని ఒప్పించి ఇక్కడి ప్రజల బాధలను సాధికారికంగా తెలియజేసి తెలంగాణ రాష్ట్ర బసాధనకు మార్గం సుగమం చేసిన మహనీయుడు అని ఆయన కొని యాడారు జయశంకర్ సార్ పేరు చరిత్రలో సుస్థిరం అన్నారు.

## గోపాల మిత్రులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



గోపాల మిత్రుల రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు శ్రీనివాస్

**శుభ తెలంగాణ :** గోపాల మిత్రులకు ఉద్యోగ భద్రత కల్పించాలని గోపాల మిత్రుల రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు శ్రీనివాస్ అన్నారు.

భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలోని భువనగిరి జిల్లా గోపాలమిత్ర సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షులు పి రాములు సభాధ్యక్షులు గా సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్ మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా పశు సంవర్ధక శాఖలో పశుగణాభివృద్ధి సంస్థల లో రైతు ఇంటి ముంగిట్లో కృత్రిమ గర్భధారణ సేవలందిస్తూ పశు వైద్యానికి రైతులకు వారధిగా ఉంటూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని పశుసంవర్ధక శాఖ సిబ్బందితో కలిసి గాలికుంటు, జబబాబు అంత్రాక్ష బీ క్యూ గురుకవ్యాధి వంటి సన్న జీవులకు పి పి ఆర్, ఎఫ్ ఎం డి టీకాలను నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అత్యవసర సమయాల్లో రాత్రి పగలు తేడా లేకుండా 24 గంటలు సేవలు అందిస్తున్న క్రమంలో యాక్సిడెంట్లు గురై ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలు రోడ్డుపైన పడుతున్నారని సీనియర్ గోపాలమిత్రులు దీర్ఘకాలిక వ్యాధులకు గురై ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలో ఉన్న 1530 మంది గోపాల మిత్రులను వెంటనే సీనియార్టీ ప్రకారం ఓ ఎస్ లు గా అవకాశం కల్పించి మిగతా గోపాల మిత్రులకు కనీస వేతనం అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ గోపాల మిత్రులకు ప్రమాద బీమా వర్తింపజేయాలని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో గోపాల మిత్రులకు అవకాశం కల్పించాలని ప్రత్యేక రాయితీపై ప్రత్యేక వాహనాలు ఇప్పించినట్లయితే మెరుగైన సేవలు అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బాలరాజు, ముత్తయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శి జి నరసింహ గౌరవాధ్యక్షులు ఉపాధ్యక్షులు కే మల్లేష్ కార్యదర్శులు కొమ్మన బాల నరసింహ గుర్రాల వేణుగోపాల్ బాతు క రాజు లింగస్వామి శేఖర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరుశరాములు కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**శుభ తెలంగాణ :**పెద్ద వంగర గ్రామం కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త దీకొండ పరశరాములు వయసు (80) మరణించారు విషయం తెలుసుకున్న స్థానిక పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకురాలు డాక్టర్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేశ్ అధ్వర్యంలో వారి కుటంబసభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపి కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు ఈ కార్యక్రమంలో జగ్గ నాయక్, అనపురం శ్రీనివాస్, సీతారాం నాయక్, వేణు, సతీష్ రెడ్డి, రాంబాబు, అనాపురం వెంకన్న, బొమ్మర వెంకన్న, తదితర కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు



**శుభ తెలంగాణ :** డోర్నకల్ మండలం కేంద్రంలో రైల్వే స్టేషన్ పరిధిలోని ప్రజాకవి గాయకుడు గద్దర్ అకాల మరణంతో తెలంగాణ సాధన ఉద్యమంలో తనదైన పాత్రపోషించారని గుర్తుచేసుకుంటూ. గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన డోర్నకల్ నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ రామచంద్రనాయక్ డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా గాయకుడు గద్దర్ మృతి



**శుభ తెలంగాణ :**ప్రజా వాగ్గేయ కారుడు, సాంస్కృతిక యోధుడు గద్దర్ హైదరాబాద్ లో వైద్య చికిత్స పొందుతూ కన్నుమూసారు. ఆయన మృతికి సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ, ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ తెలంగాణ రాష్ట్ర కమిటీ తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నది లిఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేస్తున్నది.

గుమ్మడి విఠల్ రావు గా మెదక్ జిల్లా తుప్రాన్ లో జన్మించిన గద్దర్ చిన్న నాటి నుండే కళల పట్ల ఆసక్తి తో ఉండేవాడు. ఇంజనీరింగ్ చదువుకునే రోజుల్లో విప్లవోద్యమానికి ఆకర్షతులయు జానపద కళల్ని, గేయాల్ని ప్రజల్ని చైతన్య వంతం చేయడం కోసం ఉపయోగించుకునే క్రమంలో ఇతర మిత్రులతో కలిసి "జన నాట్య మండలి"ని స్థాపించాడు. విప్లవ రాజకీయాల్ని వినూత్న పద్ధతుల్లో బహుళ ప్రచారం గావించాడు. ఆనాటి విప్లవ సంస్థ పీపుల్స్ వార్ రాజకీయాలకు ఎనలేని గుర్తింపును తెచ్చారు. ఈ క్రమంలోనే రాజ్యం దాడులకు, అక్రమ కేసులకు గురయ్యారు.శరీరం లో గత ఇరవై ఏళ్లకు పైగా బుల్లెట్ ఇంకా ఉన్నది.

ప్రజా కళల్ని, ప్రజా సంస్కృతిని, జానపద కళల్ని అభివృద్ధి చేయడం లో, ప్రజాపరం గావించడం లో గొప్పగా కృషి సాగించాడు. అంతిమంగా ఈ దేశ ప్రజల విముక్తి కోసం గోచి, గొంగడి ధరించి, కాలు కు గజ్జె కట్టి తనదయిన ప్రత్యేక ఆహార్యం తో, ముద్రతో ప్రజల్లోకి వెళ్లి అసాధారణమైన కృషిని సల్పారు. తెలుగు నేల మీదనే గాకుండా దేశ మంతటా కలియతిరిగి తన ఆటా, పాటా, మాటలతో ప్రజల్ని ఉత్రుతలూగించారు.తాను రాసిన అనేక పాటలు, గీతాలు ప్రజల్ని గొప్పగా చైతన్య వంతం చేసి ప్రజల్ని సమాజ మార్పు కోసం విప్లవోణ్ముఖుల్ని చేశాయు. మూడు నాలుగు దశాబ్దాలపాటు విప్లవ సాంస్కృతిక ఉద్యమాన్ని జన నాట్య మండలి ద్వారా, వ్యక్తిగా ముందుకు తీసుకెళ్లారు.

కారణాలేమైనప్పటికి గద్దర్ మావోయిస్టు పార్టీ నుండి, విప్లవ రాజకియాలనుండి వైదోలిగాడు. అప్పటి వరకు తీవ్రంగా విబేధించిన బూర్జువా రాజకీయాల్ని చేపట్టాడు. బూర్జవా పార్టీలతో మమేకం అయ్యాడు. పార్లమెంటరీ ఎన్నికల పోరాటమే ప్రధాన పోరాట రూపంగా ఎంచుకొని తనదయిన పద్ధతుల్లో ముందుకు సాగుతున్నాడు.ఈ క్రమంనే గద్దర్ కన్నుమూసారు.

గద్దర్ తన జీవన చివరంకం కాలాన్ని మినహాయస్తే ఆయన ప్రజా కళాకారుడుగా, వాగ్గేయ కారుడిగా , విప్లవ రచయితగా, జానపద కళలకు, అభివృద్ధి కి అసమాన్యమైన కృషిని సాగించాడు. సాంస్కృతిక సేనానిగా, యోధుడిగా గొప్ప కృషి సల్పాడు. ప్రతి కళాకారుడు, రచయితా, కవి గద్దర్ కు సలాం

## శ్రావణ మాస బోనాలు ఉత్సవాలలో పాల్గొన్న: ఉప్పల శ్రీనివాస్ గుప్త..



**శుభ తెలంగాణ :** శ్రావణ మాస బోనాల సందర్భంగా ఆదివారం కొత్తపేట మహంకాళి టెంపుల్, గ్రీన్ పార్క్ కాలనీలోని ఈదమ్మ టెంపుల్ లో బోనాలు ఉత్సవాలకు హాజరై అమ్మవారిని దర్శించుకున్న ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలంతా సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్లు అన్నారు. రైతులు అందరూ బాగుండాలని, రాష్ట్ర ప్రజలు అందరు బోనాల పండుగను మంచిగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగాల రాహుల్ గౌడ్, ఐవిఎఫ్ నాయకులు, ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ బోనాల అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్



**శుభ తెలంగాణ :**శేరిలింగంపల్లి నియోజకవర్గం శ్రావణ బోనాల సందర్భంగా గంగారం హుడా కాలనీలోని అమ్మవారి ఆలయం సందర్శించి పూజలు అర్చనలు చేయించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్ ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి కమిటీ సభ్యులు సత్కరించారు.

## బంజారా తండాలో వన భోజనాలు



**శుభ తెలంగాణ :**టేకులపల్లి మండలం కోయగూడెం పంచాయతీ లోగల గ్రామం బావోజి తండా లో వనభోజన కార్యక్రమం పాల్గొన్న ఆనవాయితీ ప్రకారంగా ప్రతి సంవత్సరం గిరిజన బంజారా తండాలో జరిగే కార్యక్రమం వనంలోకి వెళ్లి భోజనాలు చేసి మళ్లీ తిరిగి వస్తారు వర్షాలు సమృద్ధిగా పడి పంటలు బాగా పండాలని గ్రామస్తులు వనదేవతలకు పూజించి తమ కోరికలు తీర్చాలని కోరుకుంటారు

# ప్రపంచంలోనే పోచంపల్లి చేనేత వస్త్రాలకు ప్రత్యేక గుర్తింపు

- మిస్సెస్ ఇండియా తెలంగాణ ఫైనల్ లిస్టులతో రాంప్ వాక్
- మెసేజ్ ఇండియా తెలంగాణ, సేవ ఫౌండేషన్ రీజనల్ డైరెక్టర్ మమతా త్రివేది







**శుభ తెలంగాణ :**ప్రపంచంలోనే పోచంపల్లి చేనేత వస్త్రాలకు ప్రత్యేక గుర్తింపు ఉందని మెసేజ్ ఇండియా తెలంగాణ, సేవ ఫౌండేషన్ రీజనల్ డైరెక్టర్ మమతా త్రివేది అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 24 హైదరాబాద్ నోవాటెల్ హొటల్ లో నిర్వహించే మిస్సెస్ ఇండియా ఫ్రీ ఫైనల్స్ లో భాగంగా చేనేత వస్త్రాల ప్రాచుర్యం కల్పిస్తూ దానికి రిహార్సల్స్ ని చేనేత కార్మికులతో కలిసి చేనేత ఫ్యాషన్ షో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అద్భుతమైన చేనేత వస్త్రాలను రూపొందించే పోచంపల్లి కళాకారులను ఆమె అభినందించారు. ఇలాంటి వస్త్రాలకు నేడు అంతర్జాతీయ స్థాయిలో పూర్తిస్థాయి ఇంకా లభించే లేదని అన్నారు. సంబంధించిన ప్రాచుర్యం కల్పించే దిశలోని ఇలాంటి ఫ్యాషన్ షో లను ఏర్పాటు చేసి కార్పొరేట్ స్థాయిలో ప్రాచుర్యం కల్పిస్తామని ఆమె తెలిపారు. భారతదేశవ్యాప్తంగా బనారస్ తర్వాత పోచంపల్లి చేనేత వస్త్రాలను వినియోగిస్తున్నారని ఆమె అన్నారు. చేనేత కార్మికులు రూపొందించే అవసరాలను ఒకే విధంగా రూపొందించకుండా నేడు మారుతున్న మార్కెట్ కి అనుగుణంగా ప్రతి ఒక్కరు ధరించి స్థితిలో డిజైన్లతో పాటు వస్త్రాల రూపకల్పన శైలిని కూడా మార్పు చెందుతే కార్మికులకు అని పని లభిస్తుందని ఆమె అన్నారు. మిస్సెస్ ఇండియా తెలంగాణ సేవా ఫౌండేషన్ ద్వారా చేనేత పరిశ్రమని ప్రమోట్ చేయడం ఇది రెండో సంవత్సరం ఇందులో భాగంగా ప్రతి సంవత్సరం చేనేత కార్మికులకు సంబంధించిన విద్యార్థులకు కావలసిన చదువుకు సంబంధించి సేవా ఫౌండేషన్ వారిని దత్తకు తీసుకుంటుందని ఆమె తెలిపారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం మరింత కృషి చేసి రానున్న రోజుల్లో పూర్తిస్థాయి ప్రచారం కల్పించే దిశలో ఫౌండేషన్ పని చేస్తుందని తెలిపారు. అలరించిన ఫ్యాషన్ షో

పోచంపల్లి చేనేత కార్మికుల రూపొందించిన వస్త్రాలతో చేనేతకు సంబంధించిన ప్లే కార్డులను ప్రదర్శిస్తూ చేనేత కార్మికులతో కలిసి మిస్సెస్ ఇండియా తెలంగాణ ఫైనల్ లిస్టులలు రాంప్ వాక్ చేశారు.

విభిన్న సైజులు చేనేత వస్త్రాలను ధరించి ఏర్పాటు చేసిన ఈ అంశం పలువురిని అలరించింది. ఈ కార్యక్రమంలో టైం డే అధ్యక్షుడు తడక రమేష్, భారత లవ కుమార్ కర్నాటి పురుషోత్తం మెరుగు శశికళ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్ఫూర్తితో ప్రజల పక్షాన పోరాడుదాం

- ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్ పిలుపు




**శుభ తెలంగాణ :**ప్రజా యుద్ధ నౌక గద్దర్ కి నివాళులర్పించి విజయవంతంగా జరిగిన ఎంసిపిఐ(యు) మియాపూర్ డివిజన్ స్థాయి సమావేశం అమరవీరుల స్ఫూర్తితో దోపిడి మతోన్మాదానికి వ్యతిరేకంగా సాధారణ ప్రజల పక్షాన ఉండి పోరాడుదామని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వనం సుధాకర్ అన్నారు. ఈరోజు ఎంఏ నగర్ లో యంసిపిఐ(యు) మియాపూర్ డివిజన్ స్థాయి పార్టీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశం ముందుగా యుద్దనౌక, ప్రజా గాయకుడు మరణం పట్ల సమావేశం గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించింది. ప్రజా ఉద్యమాలకు గద్దర్ మరణం తీరనిలోటని సమావేశం అభిప్రాయపడింది. ఈ యొక్క సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వనం సుధాకర్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో మతోన్మాద అవకాశవాద, రాజకీయాలు రాజ్యమేలుతున్నాయని వీటికి వ్యతిరేకంగా సమీకరించి వారి సమస్యల పరిష్కారం కోసం రాజులేని పోరాటాలు పార్టీ సభ్యులు చేయాలని పిలుపునిచ్చారు. లాసాని రాజు అధ్యక్షతన వహించిన ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదన్ శెట్టి రమేష్ సహాయ కార్యదర్శి అనిల్ కుమార్, కార్యదర్శి వర్గసభ్యులు వి తుకారాం నాయక్, దానయ్య,తాండ్ర కళావతి,పల్లె మురళి ఇస్లావత్ దశరథ్ నాయక్, డి.లక్ష్మి,యన్.గణేష్,వై. రాంబాబు,బి.విమల,రంగస్వామి తదితరులు పాల్గొన్నారు. మియాపూర్ డివిజన్ కార్యదర్శిగా ఇస్లావత్ దశరథ్ నాయక్ ఎన్నిక

ఎంసిపిఐ(యు) మియాపూర్ డివిజన్ కమిటీకి 25 మంది తోటి సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. డివిజన్ కార్యదర్శిగా ఇస్లావత్ దశరథ్ నాయక్,సహాయ కార్యదర్శిగా పల్లె మురళి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యదర్శి వర్గ సభ్యులుగా డి నరసింహ,డి. మధుసూదన్,లలిత,జి. లావణ్య,జి. శివాని, డివిజన్ కమిటీ సభ్యులుగా ఎండి సుల్తానా బేగం,ధారా లక్ష్మి, ఎన్ నాగభూషణం, టి నర్సింగ్,ఏ శంకర్, ఎం సంతోష్,ఎం చందర్, కోడి పాక రాజు,భూసాని రవి, శంకర్ గౌడ్,అనిత,గౌసియాబేగం లను సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నది.

ఇస్లావత్ దశరథ్ నాయక్
%వీజూ×(ఖ%)మియాపూర్ డివిజన్ కార్యదర్శి

# బోనాలు తెలంగాణ సాంస్కృతిక ప్రతీక -రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు

**శుభ తెలంగాణ :**బోనాలు బలహీనవర్గాల ఇష్టమైన పండుగ-జాతీయ బీసీ దల్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి

సకల జనులు సుఖశాంతులతో ఉండాలని కోరుకునే ప్రజల ఇష్టమైన పండుగ బోనాలు అని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు అన్నారు. బోనాలు తెలంగాణ ప్రజల సాంస్కృతిక, సాంప్రదాయ

వైభవానికి ప్రతీక అని ఆయన తెలిపారు. గడిచిన 10 ఏళ్లుగా సెంట్రల్ ఓబీసీ కమిటీ ఈసారి కూడా చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం జాతీయ అధ్యక్షురాలు ఎం భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో నగరం నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళలు పాల్గొని బోనాలు సమర్పించి భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఓబీసీ సెంట్రల్ కమిటీ ఆహ్వానం మేరకు కార్యక్రమంలో డాక్టర్ వకుళాభరణం పాల్గొని బోనాలు సమర్పించారు ఈ సందర్భంగా ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఇక్కడి పండుగలు ఇక్కడి సాంప్రదాయాలు ఇక్కడి వంటకాలు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి పొందుతుండడం ఆనందంగా ఉందన్నారు .ఇవన్నీ కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవవలనే సాధ్యమవుతున్నదని ఆయన అన్నారు. బోనాలు పండుగ క్షేమాన్ని కోరే గొప్ప శ్రేయోధాయకమైన పండుగ అని ఆయన అభివర్ణించారు. ప్రకృతిలో ఏర్పడే ఋతువులలో జరిగే మార్పుల కారణంగా ప్రజలకు ఎలాంటి అంటువ్యాధులు గాని రోగాలు గాని ఇతర బాధలు గాని రాకుండా చల్లగా చూడాలని కోరుకునే ఒక మహోన్నతమైన పండుగనే తెలంగాణ బోనాల పండుగ అని ఆయన అన్నారు. సెంట్రల్ ఓబీసీ కమిటీ అధ్యక్షురాలు ఏం భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గత గడిచిన గడిచిన పదేళ్లుగా



క్రమం తప్పకుండా అమ్మవారికి బోనాలను సమర్పించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నామని ఆమె తెలిపారు ఈ బోనాలలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్న ఎంతో మందికి మేలు జరిగిందని ఉన్నతమైన అవకాశాలు వచ్చాయని ఆమె తెలిపారు. జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి ప్రసంగిస్తూ అన్ని వర్గాల ప్రజలు బాగుండాలని కోరుకుంటూ అమ్మవార్లను ప్రార్థిస్తూ బలహీన వర్గాలకు సంబంధించిన చెందిన అక్కచెల్లెళ్లు నిర్వహించే గొప్ప పండుగని బోనాలు అని అన్నారు. ఏళ్ల తరబడిగా ఈ సాంప్రదాయాన్ని పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన సోదరీమణులు కొనసాగిస్తున్నారని ఈ ఘనత ఆ వర్గాలకు చెందిన సోదరీమణులకే చెందుతుందని ఆయన అన్నారు. నగరంలో ఆషాడ మాసంలో బోనాలు నిర్వహించడం సంప్రదాయంగా వస్తున్నదని ఈ పండుగను రెండు మూడు నెలల పాటు నగరమంతా అన్ని వీధులలో నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఇది బోనాల సందర్భంగా డాక్టర్ వకుళాభరణం, దుండ్ర కుమారస్వామి ,భాగ్యలక్ష్మి వివిధ ప్రాంతాల నుండి భాగ్యలక్ష్మి అమ్మవారి దేవాలయ ప్రాంగణానికి చేరుకున్న మహిళలు బోనమెత్తి అమ్మవారి దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం భాగ్యలక్ష్మి అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళలు బోనాలు సమర్పిస్తున్న సందర్భంగా చార్మినార్ ప్రాంతంలో కోలాహలం కనిపించింది. తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయ ఆధ్యాత్మిక వైభవానికి నిలువెత్తు నిదర్శనంగా ఈ కార్యక్రమము అత్యంత వైభవంగా కొనసాగింది.

# తెలంగాణలో అమృత్ భారత్ స్టేషన్లు మోదీ ఇచ్చిన వరం - గజ్జల యోగానంద్



**శుభ తెలంగాణ :**అమృత్ భారత్ స్టేషన్ల పథకంలో భాగంగా తెలంగాణలోని మొత్తం 39 రైల్వే స్టేషన్లను గుర్తించి వీటిని సంపూర్ణంగా ఆధునీకరించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో మొదటి విడతగా తెలంగాణకు సంబందించిన 21 స్టేషన్లకు సంబంధించిన ఆధునీకరణ పనులను నిన్న ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ గా ప్రారంభించారు.

అమృత్ భారత్ స్టేషన్ల పథకంలో భాగంగా రైల్వే స్టేషన్లను ఆధునీకరించడంతో పాటు స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచి ప్రయాణి కులకు వెయిటింగ్ హాల్స్, టాయిలెట్స్, లిఫ్టు, ఎస్కలేటర్లు, ఉచిత వై-ఫై సదుపాయాన్ని కూడా కల్పించనున్నారు. ఈ వర్చువల్ కార్యక్రమ ప్రారంభోత్సవంలో శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గజ్జల యోగానంద్ ప్రజలు మరియు శ్రేయోభిలాషుల తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్బంగా గజ్జల యోగానంద్ మాట్లాడుతూ తెలంగాణలో అమృత్ భారత్ స్టేషన్లను ఆధునికరణకు మోదీ శంకుస్థాపన చేయడం చాల ఆనందంగా ఉందని, తెలంగాణ ప్రజలకు ప్రధాని మోదీ ఒక వరాన్ని ఇచ్చారని, ఈ సందర్బంగా మోదీకి ధన్యవాదాలు తెలియజేశారు యోగానంద్.

తెలంగాణ రాష్ట్రంలోని జంట నగర ప్రాంతంలోని ముఖ్యమైన సబర్బన్ స్టేషన్ అయిన హాఫీజ్ పేట్ రైల్వే స్టేషన్ పెరుగుతున్న రైలు వినియోగదారుల అవసరాలను తీర్చే ఉద్దేశ్యంతో ఎ.బి.ఎస్.ఎస్ పథకం కింద ఎంపిక చేయబడిందని గడిచిన ఎన్నో ఏళ్లుగా స్టేషన్ ప్రయాణికుల రద్దీలో గణనీయమైన వృద్ధిని సాధించిందని మరియు ప్రస్తుతం ప్రతిరోజూ 12,000 మంది ప్రయాణీకుల సంఖ్యతో సుమారు 96 రైళ్ల సర్వీసులు రాకపోకలు సాగిస్తున్నాయని సబర్బన్ స్టేషన్ గా అభివృద్ధి చెంది, హైదరాబాద్ లోని పచ్చిమ ప్రాంతాల్లోని ప్రయాణికుల సౌకర్యార్థం ఈ స్టేషన్ను దాదాపు రూ 26.6 కోట్ల వ్యయంతో "అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్" కింద అభివృద్ధి చేసేందుకు ప్రణాళికా సిద్ధమైందని యోగానంద్ తెలియజేశారు.

ఈ క్రమంలో స్థానిక ఉత్పత్తులకు సరైన గుర్తింపు కల్పించేందుకు 'వన్ స్టేషన్ వన్ ప్రాడక్ట్ దుకాణాలు, ప్రయాణీకులకు అవసరమైన సమాచారం అందించే వ్యవస్థలు, ఎగ్జిక్యూటివ్ లాంజ్లు ఏర్పాటు చేయబోతున్నారని, దివ్యాంగులకోసం ప్రత్యేక ఏర్పాట్లు, పట్టాలకు ఇరువైపులా కాంక్రీట్ బాటలు, రూఫ్ ప్లాజాలు (అవసరాన్ని బట్టి), దీర్ఘకాలంలో అవసరమయ్యే నిర్మాణాలను ఈ పథకంలో భాగంగా చేపట్టనున్నారని తెలిపారు.

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అంతర్జాతీయ ప్రమాణాలతో వచ్చే 40 ఏళ్ల అవసరాలు తీర్చేవిధంగా అభివృద్ధి చేసేందుకు రూ.715 కొట్లు, చరపలి టర్మినల్ అభివృద్ధికి రూ.221 కోటను కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే కేటాయించిందని యోగానంద్ తెలియజేశారు.

అభివృద్ధి పనులను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని, కేంద్ర ప్రభుత్వ సుపరిపాలనను ఇలాంటి అభివృధి పనులు అద్దం పడుతున్నాయి అని యోగానంద్ తెలుపుతూ పార్టీలకు అతీతంగా ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు హర్షం వ్యక్తం చేసారు.

నరేంద్ర మోదీ పాలనలో దేశం శుభిక్షంగా ఉందని, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, కానీ తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి అంశంలో విఫలమైందని యోగానంద్ తెలిపారు. ప్రతి భారతీయ పౌరుడు నరేంద్ర మోదీ పాలన కోరుకుటున్నారని, ప్రజలు తెలంగాణలో కూడా బిజేపి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావలని ఆకాంక్షితున్నారని, జరిగే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు బి.ఆర్.ఎస్ నిరంకుశ పాలనకు చెరమగీతం పాడి బిజేపి పార్టీకి భారీ విజయం చేకూరుస్తారని యోగనంద్ ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, అసెంబ్లీ, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలి మౌన పోరాటం.

## ప్రియురాలికి న్యాయం చేస్తానని హామీ: ఎంపీటీసీ నూకల సురేందర్.

**శుభ తెలంగాణ :** ప్రియుడు ప్రేమించి పెళ్లి చేసుకుంటానని మోసం చేసి పారిపోయిన విషయం తెలుసుకున్న ప్రియురాలు ప్రియుడి ఇంటి ముందు బైఠాయించింది. వివరాల్లోకి వెళ్తే గూడూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో హెచ్చు. కట్టయ్య ఉప్పమ్మ ల ఏకైక కుమార్తె ప్రభావతిని గత 7 సంవత్సరాల నుండి కసనబోయిన. లింగయ్య విమల ద్వితీయ కుమారుడు కార్తీక్ (27) ప్రేమించి పెళ్లి చేసుకుంటానని ఏడు సంవత్సరాల నుండి తన చుట్టూ తిప్పుకొని పెళ్లి చేసుకోమని అడుగుతే ఇప్పుడు చేసుకుంటా అప్పుడు చేసుకుంటా అని మాయమాటలు చెబుతున్నాడని,ఓపిక భరించలేక తన ఇంటి వద్దకి వెళ్ళి ఆయన తల్లిదండ్రులను నిలదీయగా ఊరు వదిలిపెట్టి పారిపోయాడని ప్రియురాలు ఆవేదన వ్యక్తం చేసింది. దాంతో విసుకు చెందిన ప్రియురాలు ఆ ఇంటి ముందే మౌన పోరాటం చేసింది. విషయం తెలుసుకున్న గూడూరు



పోలీసులు ప్రియురాలికి తగిన విధంగా న్యాయం చేస్తానని ఎస్సై రాణా ప్రతాప్ హామీ ఇచ్చారు. ఎంపీటీసీ నూకల సురేందర్ కూడా అమ్మాయికి కుటుంబ సభ్యుల సమక్షంలో న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని ఎస్సై తెలిపారు.

# ముఖ్యమంత్రి కెసిఆర్ పరిపాలన దేశానికే ఆదర్శం



**శుభ తెలంగాణ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు తెలంగాణా ప్రజలకు అత్యత్తమ పరిపాలననందించడమే కాకుండా, మైనారిటీల అభివృద్ధి,సంక్షేమం విషయంలో ఇతర రాష్ట్రాలన్నిటికీ ఆదర్శంగా నిలుస్తున్నారని - తెలంగాణా రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ సభ్యుడు, మాజీ హజ్ కమిటీ సభ్యుడు, తెలంగాణా ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీస్ ప్రమోషన్ డైరెక్టర్, బాల్కొండ దర్గా ముఖ్య ఉపాశకులు అయిన అబుల్ ఫతే సయ్యద్ బందగీ బాదెషా ఖాద్రీ ఆదివారం పత్రికా ప్రకటనలో కొనియాడారు. ఈ సంధర్భంగా తెలంగాణా ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమపథకాల్ని, మైనారిటీల జీవితాల్లో అవి తెస్తున్న మార్పుల్ని ఖాద్రీ వివరించారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడక ముందున్న ప్రభుత్వాలు, మైనారిటీ సంక్షేమానికి ఏడాదికి కనీసం 300కోట్లు కూడా ఖర్చు చేసేవికాదనీ, కానీ కేసీఆర్ ప్రభుత్వం సుమారు రెండువేలకోట్లను కేటాయించడమే కాకుండా, వివిధ పథకాల ద్వారా పగడ్బందీగా ఖర్చు చేస్తున్నారనీ చెప్పారు. అమ్మాయిల వివాహ ఖర్చులు భరించలేక సతమవుతున్న పేద ముస్లిం కుటుంబాల కష్టాల్ని చూసి చలించిపోయిన కేసీఆర్ అంతకు ముందు ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పకపోయినప్పటికీ,అప్పటికప్పుడు షాదీ ముబారక్ పథకాన్ని ప్రకటించి, గడచిన తొమ్మిదేళ్ళలో 32713 మంది అమ్మాయిలకు, రు.1903కోట్ల రూపాయలు ఖర్చుచేశారని చెప్పారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా 2022-23 సంవత్సరానికి 270కోట్లరూపాయలు లబ్ధిదారులకు అందిందనీ, 2023-24లో మైనారిటీ బంధు పథకం కింద, ఒక్కొక్కరికీ లక్ష రూపాయలవరకూ రుణం అందే ఏర్పాటు చేశారన్నారు. పేద ముస్లిం మహిళలకు మైనారిటీ కార్పోరేషన్ సహకారంతో శిక్షణ ఇప్పించింది 20000 కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. పేదమైనారిటీ కుటుంబాలకు చెందిన విద్యార్థినీ,విద్యార్థులకోసం 204 గురుకులాలను స్థాపించి, లక్షా ముప్ఫైవేల మందికి అత్యత్తమ విద్యను పూర్తిఉచితంగా అందిస్తున్నారని కొనియాడారు. ఒకప్పుడు ప్రభుత్వ హాస్టల్లనగానే దొడ్డుబియ్యం గుర్తుకొచ్చేదనీ, కానీ ప్రస్తుతం సన్న బియ్యంతో పాటు, వారానికి మూడుసార్లు కోడిగుడ్డుతో నాణ్యమైన ఆహారమే కాక, పూర్తి ఇంగ్లీష్ మీడియం చదువులు అందిస్తున్నారనీ, సంక్షేమంలో ఇది ఏ యూరోపియన్ దేశాలకంటే తక్కువకాదనీ ఆయన పేర్కొన్నారు. మైనారిటీ విదేశీవిద్యా నిధి పథకం కింద, విదేశాల్లో చదవాలనుకునే మైనారిటీలకు ఏడాదికి 20లక్షల రూపాయలు మంజూరు చేయడం కేసీఆర్ ఉదారతకు నిదర్శనమన్నారు. ఇవేకాకుండా, రంజాన్,క్రిస్మస్ ల సంధర్భంగా కొత్తబట్టలు,విందు సామాగ్రి ప్రతి పేదకుటుంబానికీ అందించి, ఇంటిల్లిపాదీ సుఖసంతోషాలతో పండుగ చేసుకునేలా చేయడం చాలా గొప్పవిషయమన్నారు. కేవలం మైనారిటిలకే కాకుండా, రైతుబంధు,రైతు భీమా పథకం,ధాన్యం సేకరణ, మిషన్ కాకతీయ, హరితహారం, మనఊరు-మనబడి,కంటివెలుగు,బస్తీ దవాఖానాలు,మాతా శిషు ఆరోగ్యం,కేసీఆర్ కిట్,పల్లెప్రగతి,ధరణి, పరిశ్రమల అభివృద్ధి.. ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి పథకంలోనూ కేసీఆర్ దార్శనికత స్పష్టంగా కనిపిస్తుందనీ,తెలంగాణా రాష్ట్రానికి బంగారు బాటవేయడానికి ఈ పథకాలు ఎంతగానో తోడ్పడ్డాయని ఆయన ప్రశంసించారు. అన్నిటికంటే ముఖ్యంగా - శాంతి,సుస్థిరత లేనిదే ఎంత గొప్ప పథకాలు పెట్టినా అభివృద్ధి జరగదనీ, కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో ఎలాంటి శాంతి భద్రతల సమస్యలూ లేకుండా,తెలంగాణా ప్రజలందరూ అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉంటున్నారనీ, మతకలహాల కారణంగా వివిధ రాష్ట్రాలు రావణకాష్టంలా తగలబడుతున్న ప్రస్తుత తరుణంలో, కేసీఆర్ లాంటి అందరినీ కలుపుకుపోయే ఉదారవాద భావజాలం కలిగిన నాయకుడు ముఖ్యమంత్రిగా ఉండటం తెలంగాణా ప్రజల,మరీ ముఖ్యంగా ఇక్కడి మైనారిటీల అదృష్టం అని చెప్పడం ఏమాత్రం అతిశయోక్తి కాదని ఆయన అభిప్రాయపడ్డారు.

# సొంత శాఖకు న్యాయం చేయలేని అధికార పార్టీ మంత్రి ఎర్రబెల్లి

## పంచాయతీ సిబ్బంది న్యాయమైన డిమాండ్ లను తక్షణమే అమలు చెయ్యాలి

**శుభ తెలంగాణ :**మంత్రి పదవికి తక్షణమే రాజీనామా చెయ్యాలి
పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు
ఈ రోజు కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో.... కొడకండ్ల మండల పార్టీ అధ్యక్షులు శ్రీ దారావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ....
పాలకుర్తి నియోజకవర్గం కొడకండ్ల మండల కేంద్రంలో పంచాయతీ సిబ్బంది దాదాపు నెల రోజుల నుండి సమ్మె చేస్తున్నా వారి న్యాయమైన డిమాండ్ నెరవేర్చకుండా, స్థానిక మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పంచాయతీ కార్మికులను అక్రమా అరెస్ట్ లు చేపించి, మహిళా కార్మికులనీ చూడకుండా అరెస్ట్ చెయ్యడం జరిగింది.
ప్రతి గ్రామంలో పంచాయతీ సిబ్బంది లేకుండా చాలా గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.....
వారికీ తక్షణమే వారి డిమాండ్ లను పరీక్షరించాలని కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాను.....
ఒక మంత్రిగా ఉన్న ఎర్రబెల్లి దయాకర్ రావు కి సమ్మె చేస్తున్న పంచాయతీ సిబ్బంది కనపడట్లేదా... వారికీ సంఘీభావం తెలుపకుండా ఉండటం సిగ్గు చెటు అని ఈ సందర్బంగా తెలియజేస్తున్నాను....
ఒక స్థానిక మంత్రి అయ్యి ఉండి...స్వంత నియోజకవర్గంలో



ప్రజల బాగోగులను,పట్టించుకోకుండా అసెంబ్లీ సమావేశాల్లో బంగారు మాటలు మాట్లాడడం, అభివృద్ధి జరిగింది అనడం ఎంత వరకు కరెక్టో ఆత్మ విమర్శన చేసుకోవాల్సిందిగా గుర్తు చేస్తున్నాను...
ఈ కార్యక్రమంలో...జిల్లా ప్రధాన కార్యదర్శి నూనెమూతల సోమానరసయ్య మండల బీసీ సెల్ అధ్యక్షులు వల్లబోజు రమేష్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ధర్మారపు బిక్షపతి పసునూరి రాజు కొడకండ్ల గ్రామ యూత్ అధ్యక్షుడు మసూరం మనోహర్ మండల మహిళా అధ్యక్షురాలు అందే శ్రీవర్ణ మండల యూత్ ప్రధాన కార్యదర్శి మార్గం వంశీకృష్ణ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు దేశగాని హరగోపాల్ గౌడ్, మండల సీనియర్ నాయకులు కోట వెంకన్న సోమేశ్వర్,కడరి శివరాములు కనకయ్య మష్రూమ్ శ్రీను అందేయాకన్నా విజయ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సమస్యల సాధనకై...! ఆదివాసీ ఎరుకల గర్జన...!!



**శుభ తెలంగాణ :** ఆదివాసీ ఎరుకల సమస్యల సాధనకొరకు ఆదివారం మన్సూరాబాద్ డివిజన్ లో ఏర్పాటు చేసిన ఎరుకల గర్జన సభకు ఎల్బీనగర్ నియోజజకవర్గం ఆదివాసీ ఎరుకల సంఘం నాయకుల ఆహ్వానం మేరకు బిఎన్ రెడ్డి డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ ఎల్బీనగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి అనంతరం అక్కడినుండి సభాస్థలి వరకు తపెట్టిన ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ.. ఆదివాసీ ఎరుకల హక్కుల సాధన కోసం జరిగే పోరాటంలో ముందుంటానని, వారి సమస్యల పరిస్కారం కోసం తనవంతు కృషి చస్తాను అని అన్నారు. ఆదివాసీ ఎరుకల వారు ఎదురుకుంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూతాడి కుమార్, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర ఛైర్మెన్ కూతాడి శ్రీనివాస్, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్గొండ శ్రీనివాస్, కోశాధికారి బాణపురం రఘు, ఉద్యోగ సంఘ అధ్యక్షులు వెలుగు నాగార్జున, వర్కింగ్ అధ్యక్షులు కండెల వెంకటేష్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎమ్. శామల, స్వాగత ఉపన్యాసకులు సిల్మర్తి శేఖర్, సభాధ్యక్షులు బుద్ధా సత్యనారాయణ, కావేటి వెంకట్రామ్, బళ్లారి శ్రీనివాస్ జగదీష్, శ్రీరాములు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి గద్దర్ కు ఘననివాళి..!



**శుభ తెలంగాణ :**అబ్దుల్లాపూర్మెట్ సిపిఐ మండల పార్టీ ఆధ్వర్యంలో అమరజీవి గద్దర్ కు ఘననివాళి! అనారోగ్యంతో ఆకస్మికంగా మరణించిన ప్రజా గొంతుక ప్రజా యుద్ధనౌక గద్దర్ ( గుమ్మడి విఠల్ రావు) చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన సిపిఐ అబ్దుల్లాపూర్మెట్టు మండల పార్టీ నాయకత్వం. ఈ సందర్భంగా భూపోరాట కేంద్రం రావినారాయణ రెడ్డి కాలనీ ఫేస్-3, పాపాయి గూడ భూదాన భూమిలో వందలాది మందితో బహిరంగసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆందోజ్ రవీంద్ర చారీ, ముత్యాల యాదిరెడ్డి, జిల్లా నాయకులు సామిడి శేఖర్ రెడ్డి, పబ్బతి లక్ష్మణ్, అజ్మీర్ హరిసింగ్ నాయక్, వేణుగోపాల్ సైదులు సక్రు నాయక్, నర్సింహా, ప్రసాద్, నవనీత, అరుణ, సుభద్ర, సుజాత, నారాయణ రెడ్డి, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులుగా ఇస్లావత్ అనిల్ ఎన్నిక.



**శుభ తెలంగాణ :**డోర్నకల్ మండల దుబ్బ తండా గ్రామానికి చెందిన ఇస్లావత్ అనిల్ ను మండల యూత్ అధ్యక్షుడు నియమిస్తూ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివ సేన రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం సహాయ శక్తులుగా కష్టపడుత అని ఈ బాధ్యతను నాపై నమ్మకంతో అప్పగించిన టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి , మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్ ,డీసీసీ అధ్యక్షుడు భారత్ చందర్ రెడ్డి ,డోర్నకల్ నియోజవర్గం బాధ్యులు మాలోత్ నెహ్రూ నాయక్ ,డోర్నకల్ మండల అధ్యక్షుడు డి ఎస్ జగదీష్ , రాష్ట్ర జిల్లా కమిటీ వారందరికీ ప్రత్యేక ధన్యవాదములు కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసి డోర్నకల్ గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగరేస్తామని ధీమా చేశారు ఈ కార్యక్రమంలో తారాచంద్, ఉపేందర్ గౌడ్, శ్రీను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బాలికలను వేధిస్తే కఠిన చర్యలు...!

## సీనియర్ సివిల్ జడ్జి - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఇందిర...

**శుభ తెలంగాణ :**బాలికలను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీనియర్ సివిల్ జడ్జి - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఇందిర అన్నారు. శనివారం కొత్తపేటలోని విక్టోరియా మెమోరియల్ హోం లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బాలికల రక్షణ కోసం అనేక చట్టాలున్నాయని, ఏ ఒక్కరూ అధైర్య పడొద్దని సూచించారు. చదువుకునే ప్రదేశాలలో ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే షీ టీమ్స్ సహాయంతో ముందుకెళ్లాలన్నారు. 18 సంవత్సరాలు నిండకుండానే వివాహాలు చేయడం చట్టవిరుద్ధమని, ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే సంబంధిత అధికారులకు సమాచారం అందివ్వాలని సూచించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండటం వల్ల జీవితంలో ఉన్నత




స్థితికి చేరుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది సిహెచ్. రవి, ప్రిన్సిపల్ ప్రభుదాస్, షీ టీమ్స్ ఎస్సై రాజు, సూపరింటెండెంట్ లక్ష్మీ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి ఎమ్మెల్యే, రెడ్డి ఎమ్మెల్సీల్లారా ఖబడ్ధార్..!! ఖబడ్ధార్..!



**శుభ తెలంగాణ :**ఒడ్డి సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్, బద్దూరి వెంకటేశ్వర్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. 2018 లో రెడ్డి కార్పోరేషన్ ఇస్తానని హామీ ఇచ్చి, మాయ మాటలు, భూటకపు మాటలు చెప్పి మా ఓట్లతో అధికారంలోకి వచ్చి మమ్మల్ని అవమానించడమే కాకుండా, మనపేద రెడ్డి పిల్లల భవిష్యత్తుతో ఆడుకుంటు, మాటతప్పిన ప్రభుత్వములో కొనసాగుతూ, రాజకీయ పబ్బంగడుపుతున్న, రాజకీయపదవుల కోసం ఆరాటపడుతున్నఅసమర్థ నాయకుల్లారా ఖబడ్ధార్, ఒకనాయకుడు రెడ్డి కార్పోరేషన్ అవసరం లేదంటాడు, మరొకనాయకుడు ఈడబ్ల్యూఎస్ ఎందుకంటాడు, సమాజం మీద అవగాహనలేని మీరు, పేదరెడ్డిల కోసం పోరాడుతున్న నాయకుల మీద బురదజల్లుతున్న మీరు, మనపేద రెడ్డీలకు న్యాయం చేయలేని మీరు రాజకీయముగా కొనసాగే నైతికహక్కును కోల్పోయారు, కనీసం ఈ అసెంబ్లీ సమావేశాలలోనైనా రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటుచేయియించి మీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని, ఒకవేళమన రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేయించకపోతే, భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించి, రెడ్డి నాయకుల ఇళ్లను ముట్టడించడమే కాకుండా, వారి వారి నియోజకవర్గాలలో తిరగనియ్యబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో రెడ్డి సంఘం నాయకులు నెల్లికొండి సురేందర్ రెడ్డి, ఎన్నేపల్లి లింగా రెడ్డి, మడప కిరణ్ రెడ్డి, కే. సురేందర్ రెడ్డి, దారెడ్డి రమణరెడ్డి, దేప తిరుమల్ రెడ్డి, గోలి సందీప్ రెడ్డి, గుర్రం యశ్వంత్ రెడ్డి, చైతన్య రెడ్డి, ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెండోరా పోలీస్ స్టేషన్ ను సందర్శించిన డిప్యూటీ కమిషనర్




**శుభ తెలంగాణ :** మెండోరా పోలీస్ స్టేషన్ ను నిజామాబాద్ నూతన డిప్యూటీ కమిషనర్ (లా%డ%ఆర్డర్) జయరాం ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సై జి. శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ కు ఘనంగా స్వాగతం పలికారు.ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేశారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను, రికార్డులను పరిశీలించి హైవే పైన గ్రామాల్లో రాత్రిళ్ళు పెట్రోలింగ్, బీట్లు పకడ్బందీగా తిరగాలని ఆదేశించారు. సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోచంపాడ్ ప్రాజెక్ట్ ని సందర్శించి గేట్లు ఎత్తినపుడు తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు చేశారు. అలాగే పర్యాటకులు ప్రాజెక్టు వద్దకు,గోదావరి నదిలోకి వెళ్ళి ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మెండోరా ఎస్సై శ్రీనివాస్ యాదవ్, ముప్కాల్ ఎస్సై భాస్కర చారి, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన మహానీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయశంకర్ సార్



**శుభ తెలంగాణ :** తన జీవితమంతా తెలంగాణ ఉద్యమానికి, తెలంగాణ ఏర్పాటుకు అంకితం చేసిన మహనీయులు ఆచార్య జయశంకర్ అని మండల బిఆర్ఎస్ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప కీర్తించారు. ఆచార్య జయశంకర్ సర్ 89వ జయంతి సందర్భంగా మెదక్ జిల్లా టేక్మాల్ చౌరస్తాలో ఆచార్య జయశంకర్ విగ్రహానికి మండల నాయకులలో కలసి పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్ మాజీ ఎంపీటీసీ సిద్ధయ్య నాయికోటి భాస్కర్ ఏఎంసీ డైరెక్టర్ శ్రీనివాస్ శ్రీధర్ రెడ్డి మహేందర్ యాదయ్య కొండి శీను పట్లోళ్ల మల్లిక అశోక్ ఉప్పరి సాయిలు సత్యనారాయణ సత్యం బాబా వసీం వసంత్ కిషన్ సాయిలు నాగరాజు యాదగిరి జక్కుల ప్రభాకర్ ప్రవీణ్ మరియు తదితరులు పాల్గొన్నారు

# చెట్లు కూడా మానవునికి మంచి నేస్తాలే...చెట్లను కాపాడుదాం

చెట్లను మనం కాపాడితే మనల్ని చెట్లు రక్షిస్తాయి



శుభ తెలంగాణ :మానవునికి ప్రాణవాయువుని అందించి సకల సమస్త జీవులను కాపాడుతున్న వృక్షాలు కూడా మానవునికి మంచి నేస్తాలని పి శివారెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగెడవనంలో వినూత్నంగా చెట్లకి ఫ్రెండ్షిప్ డే బ్యాండ్లను కట్టి స్నేహితులందరికీ స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు జనసేన పార్టీ నాయకులు తెలిపారు. చెట్లకు కూడా మనుషుల్లాగే ప్రాణం ఉంటుందని, మనుషులకు ప్రాణవాయువు అందించే చెట్లను కూడా ప్రతి ఒక్కరు ప్రేమించాలని, స్నేహితుల దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు ఒక్క మొక్క నాటాలని పిలుపునిచ్చారు. చెట్లు లేనిదే మానవ మనుగడ, ప్రాణకోటి లేదని అన్నారు. కాబట్టి వృక్షజాతిని కాపాడాలని అన్నారు. తంగేడు వనంలోని ప్రతి ఒక్క చెట్టుకి ఫ్రెండ్షిప్ బ్యాండ్ కట్టి వృక్ష సంపదపై తమకున్న ప్రేమను చాటారు .ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండలాధ్యక్షుడు పర్నె శివారెడ్డి,పట్టణ అధ్యక్షులుతొర్పునూరు లింగస్వామి, శివశంకర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com